


మా కలం - సామాన్యుడి బలం

నంది పత్రిక


జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 250 | గురువారం 17 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఏపీ తీరం దిశగా అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు సూచన





# శ్రీవారి దర్శనంలో.. కొత్త అనుభూతి

**తిరుమలను ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక నమూనాగా తీర్చిదిద్దుతామన్న సీఎం**

**రూ.104 కోట్లతో ఆధునీకీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం**

**భక్తుల సౌకర్యార్థం 32 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి**

**తిరుమల వచ్చే ప్రతి భక్తుడికి రూ.2 లక్షల బీమా సౌకర్యం**

**రాష్ట్రవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యం**

2లో

తిరుమలను ప్రపంచస్థాయి పవిత్ర దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ఓ గొప్ప నమూనాగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను ఆధ్యాత్మికతతో సమన్వయం చేస్తూ భక్తులకు అద్భుతమైన అనుభూతిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా, బుధవారం తిరుమలలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. రూ.104 కోట్ల భారీ వ్యయంతో టీసీఎస్ ట్రస్ట్ ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియంతో పాటు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద ఏర్పాటు చేసిన 'పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ఆయన భక్తులకు అంకితం చేశారు. భక్తులకు సరికొత్త అనుభూతిని పంచేలా ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను తీర్చిదిద్దారు.

# ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు..

**నెల్లూరులో ఆధునీకీకరించిన ఆర్ఎస్ఆర్, డీఎస్ఆర్ ప్రభుత్వ స్కూళ్లను ప్రారంభించిన మంత్రి**

**వీపీఆర్ ఫౌండేషన్ రూ.8.3 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆర్ఎస్ఆర్ స్కూల్‌కు కార్పొరేట్ హంగులు**

**డిజిటల్ తరగతులు, రోబోటిక్స్ ల్యాబ్, సింథటిక్ క్రీడా ప్రాంగణం వంటి ప్రత్యేకతలు**

**పాఠశాల పనితీరుపై సమీక్ష.. ఉత్తీర్ణత శాతం పెంచాలని అధికారులకు లోకేశ్ ఆదేశం**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, ఇతర టీడీపీ నేతలు**

2లో



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.

## పార్కింగ్ లాట్‌లో కూలిన హెలికాప్టర్.. ముగ్గురి దుర్మరణం



**అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో ఘటన**

**మృతుల్లో ఒకరు పాదచారి.. మరొకరికి గాయాలు**

2లో

**న్యూస్ ఛానల్‌కు చెందిన హెలికాప్టర్‌గా గుర్తింపు**

**ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం**

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో మంగళవారం రాత్రి ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. చాట్స్‌వర్త్ ప్రాంతంలోని ఓ పార్కింగ్ లాట్‌లో హెలికాప్టర్ కుప్పకూలడంతో ముగ్గురు అక్కడికక్కడే

## వివేకా హత్య కేసు నిందితులకు సీబీఐ కోర్టులో ఎదురుదెబ్బ

**డిశ్చార్జ్ పిటిషన్లు వేసిన గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి**

**పిటిషన్లకు విచారణార్హత లేదన్న కోర్టు**

**నిందితులపై అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టీకరణ**



## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్



**ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్**

**తనతో పాటు పలువురి ఆస్తులపైనా సీబీఐ విచారణకు డిమాండ్**

**అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి**

**గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ**

**ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా

## గంటల వ్యవధిలోనే రోడ్లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్



: ప్రభుత్వ పనులంటే కాళ్లు అరిగేలా తిరగాలి అనే విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కానీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దగ్గరికెళ్లి ప్రజలు తమ సమస్యలు చెప్పుకోగానే రోజులు, గంటల వ్యవధిలోనే పరిష్కరిం చేస్తున్నారు. నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గం, గజ్జలవారిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు తమ స్కూలుకు వెళ్లే రోడ్డు సరిగాలేదని సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయగా.. పవన్ స్పందించారు. తక్షణమే ఆ గ్రామానికి రోడ్డు నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రపంచ కప్ గెలిచిన అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ టి.సి.

## లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు?



**236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం**

**అన్ని వర్గాలను బలోపేతం చేసేలా రుణాలు అందించాలని బ్యాంకర్లకు చంద్రబాబు సూచన**

**రుణాల మంజూరులో కొన్ని బ్యాంకులు వెనుకబడటంపై సీఎం అసంతృప్తి**

**రుణాల చెల్లింపులో ఎస్హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 అని ప్రశంస**

**పీఎం సూర్యఘర్ పథకానికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి**

**కౌలు రైతులకు రుణసాయం పెంచాలని బ్యాంకులకు దిశానిర్దేశం**

రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా రుణాలను అందించాలని, లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. అమరావతిలో బుధవారం జరిగిన 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన పాల్గొని, వివిధ అంశాలపై అధికారులకు, బ్యాంకర్లకు కీలక దిశానిర్దేశం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేనప్పుడు ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ఆయన

## విద్యుత్ శాఖలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

**కారుణ్య నియామకాల ద్వారా 389 మందికి ఉద్యోగాలు**

**నేడు 25 మందికి ఏపీసీపీడీసీఎల్ లో ఉద్యోగ నియామకాలు**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్**



రాష్ట్రంలో విద్యుత్ శాఖ ఉద్యోగుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యుత్ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

## చంద్రబాబు మళ్లీ అవే హామీలు ఇస్తున్నారు

**స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ డ్రామా**

**వైసీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలపై బూటకపు ప్రచారం చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. అన్ని రంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం, జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఇప్పుడు ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలను విస్మరించి మహిళలు, రైతులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ అవే హామీలను వల్లె వేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బలహీన వర్గాలకు, మహిళలకు కొత్తగా

## లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు?:

సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల మొత్తం గతంతో పోలిస్తే పెరిగినప్పటికీ, ఆశించిన స్థాయిలో మంజూరు జరగలేదు. కొన్ని బ్యాంకులు ఇంకా వెనుకబడే ఉన్నాయి. ఈ పరిస్థితి మారాలి" అని అన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యం ఉందని, ఇందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు అందించి సహకరించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు రుణాల చెల్లింపులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. "రుణాలు తీసుకున్న వారిలో 99 శాతానికి పైగా మహిళలు సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారు. ఈ విషయంలో ఏపీ ఎస్‌హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలిచారు. కేవలం 0.67 శాతం మంది మాత్రమే చెల్లింపుల్లో విఫలమవుతున్నారు. వీరి నుంచి బకాయిలు వసూలు చేసేందుకు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్' (ఓటీఎస్) విధానంపై ఆలోచించాలని బ్యాంకులకు సూచిస్తున్నాను" అని వివరించారు. రాష్ట్రంలో 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ఎల్‌నినో కారణంగా కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతికూలతలను అధిగమించి ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, రాష్ట్ర వ్యవసాయ రంగంలో కీలకమైన కౌలు రైతులకు రుణాలు సమృద్ధిగా అందించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని ఆయన కోరారు.

## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ - గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

## విద్యుత్ శాఖలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

ఇస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. స్థానిక గుణదలలోని ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ల్లో కారుణ్య నియామక ఉత్తర్వులు అందించే ప్రదాన కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో చేపడుతున్న వివిధ ఉద్యోగ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కారుణ్య నియామకాల ద్వారా 389 మందికి ఉద్యోగాలు కారుణ్య నియామకాల కింద తాజాగా 25 మంది ఉద్యోగార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాన్స్ కో, జెన్కో, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ సంస్థల్లో ఇప్పటివరకు మొత్తం 389 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. మరణించిన విద్యుత్ శాఖ ఉద్యోగుల కుటుంబాల్లో వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగి పిల్లలు చిన్న వయస్సులో ఉన్నా, అర్హత కలిగిన వయస్సుకు వచ్చినా వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన మరో 35 నుంచి 45 మందికి కట్‌ఆఫ్ తేదీని నిర్ణయించి ప్రత్యేకంగా పరిగణించి వారికి ఉద్యోగాలు కల్పించేందుకు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. 629 ఏఈ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించాం త్వరలో ఫలితాలు అందిస్తామని, విద్యుత్ శాఖలోని అన్ని విభాగాలను కలిపి 629 అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఇ) పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించామని మంత్రి తెలిపారు. త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులకు మూడు డిఏ లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ఎలక్ట్రిసిటీ విభాగం పనిచేస్తోందన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులకు మెరుగైన శిక్షణ అందించేందుకు విశాఖపట్నంలో దాదాపు రూ. 30 కోట్ల వ్యయంతో ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్‌ను నిర్మించామని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగులకు నాణ్యమైన శిక్షణ అందించడమే దీని ఉద్దేశమన్నారు.

## చంద్రబాబు మళ్లీ అవే హామీలు ఇస్తున్నారు

పింఛన్లు మంజూరు చేయలేదని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేసిన తేదీ నుంచి కాకుండా, బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులు తమ పింఛన్ల దరఖాస్తుల ఆమోదం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. జగన్ హయాంలో వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు అందేవని, చంద్రబాబు ఆ సమర్థవంతమైన వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఏదో ఒక సాకు చూపి లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తున్నారని, జగన్ హయాంలో దాదాపు 69 లక్షల మందికి పింఛన్లు అందగా, చంద్రబాబు ప్రభుత్వం సుమారు ఆరు లక్షల మందిని తొలగించిందని ఆరోపించారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి లేమిని స్పష్టం చేస్తోందన్నారు. అసైన్డ్ భూములపై చంద్రబాబు చేస్తున్న ప్రచారాన్ని శ్రీకాంత్ రెడ్డి తప్పుదోవ పట్టించే చర్యగా అభివర్ణించారు. పదేళ్లుగా వివాదాస్పద అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టా హక్కులు కల్పించే జీవోను జగన్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ భూములను ఫ్రీహోల్డ్ ఆస్తులుగా మార్చడం ఆ జీవో ఫలితమేనని, కానీ దీనిని తమ ఘనతగా చెప్పుకుంటూ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి 5 లక్షల ఇళ్లు కేటాయించామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పడంపై స్పందిస్తూ.. జగన్ ప్రభుత్వం మహిళల పేరు మీద పంపిణీ చేసిన 30 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

## ముఖేశ్ అంబానీ ఇంట భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజలు.. వీడియోలు వైరల్

ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అంబానీ కుటుంబ సభ్యులు తమ నివాసమైన 'యాంటిలియా'లో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ఇక్కడ కొలువైన గణపతిని 'యాంటిలియా చా రాజా'గా పిలుస్తూ విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సర్వాంగ సుందరంగా అలంకరించిన గణపతి విగ్రహానికి ముఖేశ్ అంబానీ, నీతా అంబానీ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చిన్నారులు సైతం ఈ ఉత్సవాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంబానీ కుటుంబ సభ్యులు భక్తిపారవశ్యంతో హారతులు ఇస్తూ, స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్న దృశ్యాలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక చవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం అంబానీ కుటుంబానికి ఎప్పటి నుంచో వస్తోన్న ఆచారం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూనే, తమ స్థాయికి తగ్గినట్లుగా ఈ ఉత్సవాలను నిర్వహించడం వారి ప్రత్యేకత. ఈ వేడుకల్లో అంబానీ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు అందుకున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

**వినాయక నిమజ్జనంలో అపశ్రుతి**

**నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు మృతి**

సంగారెడ్డి జిల్లాలో వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. గణేశ్? నిమజ్జనానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఆరుగురు పిల్లలు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో చోటుచేసుకుంది. కాగా మృతులంతా శిరీష ఛారిటబుల్ ట్రస్ట్? విద్యార్థులుగా గుర్తించారు. ఒక్కసారిగా ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి

**నవంబరు 19న రాజీవ్ యువ వికాసం ప్రారంభం**

**తొలి విడతగా రూ.1 లక్ష ఆర్థికసాయం అందజేత**

**తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**ప్రజాభవన్‌లో ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా**

తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం తొలి విడతగా రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నవంబరు 19 నుంచి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించేలా అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, గురుకులాల పనితీరు, స్కాలర్‌షిప్‌లు, మౌలిక వసతులు, స్టడీ సర్కిళ్ల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను నేరుగా గవర్నమెంట్ ఆఫీసుల్లోనే స్వీకరించాలని, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురుకుల స్కూళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే గత పదేళ్లలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్, ఇతర సంక్షేమ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే అవకాశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం అనేది తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో తీసుకొచ్చిన ఒక సంక్షేమ పథకం. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన యువత సొంతంగా వ్యాపారం లేదా స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం గరిష్టంగా రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. యువతలో ఉన్న నైపుణ్యాలను ప్రోత్సహించడం, ఆర్థిక స్వాలంబన చేకూర్చడంతో పాటు వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది.. సొంత కాళ్లపై నిలబడేలా చేయూత అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన శాశ్వత నివాసి అయి ఉండాలి. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ లేదా ఇతర ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత దీనికి అర్హులుగా భావిస్తారు. దరఖాస్తుదారుల కుటుంబ వార్షిక ఆదాయం ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ పరిమితికి లోబడి ఉండటంతో పాటు, వారి వయస్సు సాధారణంగా 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్పించాలి. ఆయా జిల్లాల్లో కలెక్టర్ల పర్యవేక్షణలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, ఆర్థిక సాయాన్ని నేరుగా అందిస్తారు. మొదటిది రూ. 50 వేల స్కీమ్. ఇందులో లోన్ వంద శాతం రాయితీ ఉంటుంది. రెండోది రూ. 1 లక్ష స్కీమ్. ఇది వర్తించేవారికి వారికి 90శాతం రాయితీ ఉంటుంది. తర్వాత 2 లక్షల స్కీమ్, 3 లక్షల వరకు లబ్ది పొందే కేటగిరీ ఉంది. లక్ష నుంచి 3 లక్షల వరకు ఉన్న కేటగిరీలలో లబ్దిదారులు కొంత మొత్తం తిరిగి చెల్లించాలి. మిగతా మొత్తానికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది.

## మోదీ 76వ పుట్టినరోజు: 76 రకాల వంటకాలతో తమిళనాడు చెఫ్ వినూత్న శుభాకాంక్షలు

**మోదీ 76వ పుట్టినరోజుకు తమిళనాడు చెఫ్ వినూత్న కానుక**

**ఆరోగ్యకరమైన 76 రకాల సలాడ్లతో ప్రత్యేక విందు ఏర్పాటు**

**పుచ్చకాయలపై ప్రధాని మోదీ, ఆయన తల్లి హీరాబెన్ చిత్రాల చెక్కడం**

**ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమన్న చెఫ్ సెల్వకుమార్**

**ప్రధానిపై అభిమానంతోనే ఇది చేశానని వెల్లడి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు (సెప్టెంబరు 17) సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలకు ఏర్పాట్లు జరుగుతుండగా, తమిళనాడుకు చెందిన ఓ చెఫ్ తన అభిమానాన్ని అత్యంత వినూత్నంగా చాటుకున్నారు. ప్రధాని మోదీకి 76 ఏళ్లు నిండిన సందర్భంగా, ఏకంగా 76 రకాల వంటకాలను సిద్ధం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

తమిళనాడులోని తిరునల్వేలికి చెందిన ప్రముఖ చెఫ్ సెల్వకుమార్ ఈ అరుదైన కానుకను సిద్ధం చేశారు. కేవలం వంటకాలతోనే ఆగకుండా, పుచ్చకాయలపై ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లి హీరాబెన్ మోదీ చిత్రాలను అందంగా చెక్కారు. ప్రధాని యువకుడిగా ఉన్నప్పటి చిత్రం, ప్రస్తుత రూపాన్ని కూడా పుచ్చకాయలపై ఆవిష్కరించి తన కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆరోగ్యకరమైన, సహజ సిద్ధమైన ఆహారాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో 'నో-కుక్' (వండకుండా చేసే) థీమ్‌తో ఈ 76 రకాల వంటకాలను తయారు చేయడం విశేషం. వీటిలో 24 రకాల కూరగాయలు, పండ్లతో చేసిన సలాడ్లు, 26 రకాల మొలకెత్తిన పప్పులతో చేసిన సలాడ్లు, 14 రకాల దుంపలతో తయారుచేసిన సలాడ్లు ఉన్నాయి.

ఈ సందర్భంగా చెఫ్ సెల్వకుమార్ మాట్లాడుతూ, ప్రధాని మోదీపై తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకే ఇలా చేశానని తెలిపారు. సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రజలకు తెలియజేయడానికే ఈ 76 రకాల వంటకాలు సిద్ధం చేశానన్నారు. ప్రధాని ఆయురారోగ్యాలతో ఉంటూ దేశానికి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

కాగా, సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం సెల్వకుమార్ సిద్ధం చేసిన ఈ ప్రత్యేక వంటకాలు, పుచ్చకాయల చిత్రాలు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ప్రశంసలు అందుకుంటున్నాయి.



## శ్రీవారి దర్శనంలో.. కొత్త అనుభూతి

ఇందులో శ్రీవారికి జరిగే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో పాటు తిరుమల క్షేత్రంలోని వివిధ ప్రాంతాలను 3డీ సాంకేతికత ద్వారా కళ్లారా వీక్షించే అవకాశం కల్పించారు. 6డీవీఆర్ వర్చువల్ రియాలిటీ ద్వారా శ్రీవారి దర్శన అనుభూతిని ముఖ్యమంత్రి స్వయంగా స్వీకరించి, ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం, ఆధునీకీకరించిన ఎస్వీ మ్యూజియాన్ని సీఎం ప్రారంభించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీనివాసుని కల్యాణ ఘట్టం వంటి విశేషాలను భక్తులకు సులభంగా అర్థమయ్యేలా ఇందులో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణదేవరాయలు వంటి మహారాజులు స్వామివారికి సమర్పించిన ఆభరణాల 3డీ నమూనాలు, చారిత్రక వస్తువులు, స్వామివారి కిరీటాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పానోరమిక్ స్క్రీన్‌పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో రూపొందించిన శ్రీవారి పరిణయ వీడియోను ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. ఆనాటి సంగీత విద్వాంసులు వాడిన వాయిద్య పరికరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మరికొన్ని కీలక ప్రకటనలు చేశారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి ఎల్ఐసీ భాగస్వామ్యంతో ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. దీని ద్వారా తిరుమలలో దురదృష్టవశాత్తూ భక్తుడు మరణిస్తే వారి కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల నుంచి కూడా ఆలయ నిర్మాణానికి విజ్ఞప్తులు వస్తున్నాయని చెప్పారు. అనంతరం, తిరుమలలో భక్తుల సౌకర్యార్థం రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. నారాయణగిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, దాతల ప్రతినిధులు సుచిత్రా ఎల్లా, నితిన్ సేత్‌లతో కలిసి ఆయన ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణించారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే కొండపై 89.5 శాతం పచ్చదనం ఉందని గుర్తుచేశారు. ఆధ్యాత్మికత, పర్యావరణ పరిరక్షణ, సేవ, ఆధునిక సాంకేతికత వంటి ఆరు కీలక అంశాల ప్రాతిపదికన తిరుమల తిరుపతి దేవస్థానం కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు..

అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

**కార్పొరేట్ హంగులతో ఆర్ఎస్ఆర్ స్కూల్** వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం. చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు.

**ఫలితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్** పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ లాట్‌లో కూలిన హెలికాప్టర్.. ముగ్గురి దుర్మరణం

మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా, అతడిని ఆసుపత్రికి తరలించారు. ఈ వివరాలను లాస్ ఏంజిల్స్ ఫైర్ డిపార్ట్‌మెంట్ (ఎల్ఏఎఫ్‌డీ) ధ్రువీకరించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటల సమయంలో మేసన్ అవెన్యూలోని వాణిజ్య భవనాల మధ్య ఉన్న పార్కింగ్ స్థలంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. హెలికాప్టర్ నేలను ఢీకొట్టగానే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పార్క్ చేసి ఉన్న నాలుగు వాహనాలు, రెండు కార్గో కంటైనర్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న 50 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. మృతుల్లో ఒకరు ప్రమాద సమయంలో పార్కింగ్ లాట్‌లో నడుచుకుంటూ వెళ్తున్న పాదచారి అని ఎల్ఏఎఫ్‌డీ కెప్టెన్ బ్రాండెన్ సిల్వర్‌మాన్ తెలిపారు. మిగిలిన ఇద్దరు హెలికాప్టర్‌లోని సిబ్బంది అయి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఎంతమంది ఉన్నారనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఈ హెలికాప్టర్ ప్రముఖ న్యూస్ ఛానల్ ఎన్‌బీసీ4కు చెందిన యూరోకాప్టర్ ఇూ350 దీ2 మోడల్‌గా గుర్తించారు. సమీపంలో ఒక మెట్రో బస్సు, కారు ఢీకొన్న మరో ప్రమాదాన్ని కవర్ చేయడానికి వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఇప్పటికే సమీపంలో ఉండటంతో వేగంగా సహాయక చర్యలు చేపట్టగలిగారు. ప్రమాదానికి గల కారణాలపై జాతీయ రవాణా భద్రతా బోర్డు, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విచారణ చేపట్టనున్నాయి. ఈ ఘటనపై లాస్ ఏంజిల్స్ మేయర్ కరెన్ బాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సంతాపం తెలిపారు.

## వివేకా హత్య కేసు నిందితులకు సీబీఐ కోర్టులో ఎదురుదెబ్బ

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. తమపై నమోదైన తీవ్ర అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రధాన నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా కొట్టివేసింది. కేసులో ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్ రెడ్డి, ఏ6 గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు డిశ్చార్జ్ పిటిషన్లను సమగ్రంగా విచారించిన కోర్టు, వాటికి ఎలాంటి విచారణార్హత లేదని తేల్చిచెప్పింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లు, సాంకేతిక ఆధారాలు, సమర్పించిన సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... నిందితులపై ఉన్న అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టం చేసింది.

## గంటల వ్యవధిలోనే రోడ్లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్

దీపిక తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరగా.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి దీపిక తన ఇంటికి చేరేలోపే.. పవన్ కల్యాణ్ రోడ్డు మంజూరు చేయడంతో పాటు, అధికారులు రోడ్డు నిర్మాణాన్ని కూడా పూర్తి చేసేశారు. కానిస్టేబుల్ బాబురావు తన గ్రామానికి రోడ్డు కావాలని ఓ వేదిక మీద ఉపముఖ్యమంత్రిని కోరగా.. వేదిక దిగే లూపే పవన్ ఆ గ్రామానికి రోడ్డు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇవే కాకుండా.. గ్రామాల్లో రోడ్ల ఏర్పాటుకు చేసిన తీర్మానాలకు కూడా స్పందించి.. రోడ్లను మంజూరు చేశారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ మంజూరు చేసిన రోడ్లలో చాలా రోడ్లు దాదాపు వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్నవే.

# ఉద్యోగం కోరుకునే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలి.




## సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టితో రాష్ట్రానికి పెట్టుబడులు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . (నంది పత్రిక ):** నా స్వస్థలమైన నంద్యాలలో, భవిష్యత్ భారతాన్ని తీర్చిదిద్దే యువతీ యువకుల మధ్య ఈ సదస్సును ప్రారంభించడం నాకెంతో సంతోషాన్ని ఇస్తోందని, ఒక రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా శాశ్వత మార్పు రావాలంటే అది యువశక్తితోనే సాధ్యమని, అందుకే మా మంచి కూటమి ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి, ఉపాధి భద్రతకు పెద్దపీట వేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో యువత భవిష్యత్ కు భరోసా అను సదస్సును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నా స్వస్థలమైన నంద్యాలలో భవిష్యత్ భారతాన్ని తీర్చిదిద్దే యువతీ యువకుల మధ్య ఈ సదస్సు ప్రారంభించడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంధోందని, రాష్ట్రంలో నైనా, దేశంలో నైనా శాశ్వత మార్పు రావాలంటే అది యువ శక్తి తోనే సాధ్యం అని, మా మంచి ఉమ్మడి ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి, ఉపాధి భద్రతకు పెద్ద పీఠ వేస్తోందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఒకప్పుడు రాయలసీమ అనగానే తీవ్ర వర్షాభావం, రైతుల కష్టాలు, ఉపాధి లేక వలసలు గుర్తుకొచ్చేవి. కానీ నేడు పరిస్థితులు మారాయని. మన ప్రాంతం కరువుతో పోరాడే స్థితి నుంచి అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని. పరిశ్రమల రాకతో రాయలసీమ ముఖచిత్రం పూర్తిగా మారిపోతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా–ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గ్లోబల్ ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్రానికి వస్తున్న భారీ పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా స్థానిక యువతకు వేలాది ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయనీ. రాజకీయాల్లో విలువలు, అభివృద్ధిలో పారదర్శకత ఉండాలని కోరుకునే నేటి తరం.. దేశ నిర్మాణంలోనూ బాధ్యతాయుతంగా భాగస్వామ్యం కావాలని. మీ ఓటు హక్కు ద్వారా సమాజ భవితవ్యాన్ని మార్చే నాయకత్వాన్ని ఎన్నుకోండని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.

విద్యార్థులతో ముఖాముఖి & వ్యవస్థాపకతపై సందేశంప్రసంగం అనంతరం ఎంపీ విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, స్టార్టప్ ఆలోచనలు, ప్రాంతీయ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆమె వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్త, 'మీతో' (మీతో) యాప్ వ్యవస్థాపకుడు న్యాస పవన్ కృషిని ప్రత్యేకంగా అభినందిస్తూ.."ఉద్యోగం కోరుకునే స్థాయి నుంచి పలువురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడమే నిజమైన విజయం; విద్యార్థులు స్టార్టప్‌లు, ఆవిష్కరణల వైపు ముందడుగు వేయాలి" అని పిలుపునిచ్చారు. శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ "శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'భవిష్యత్తుకు భరోసా' కార్యక్రమాన్ని మొట్టమొదటిగా నిర్వహించడం మాకెంతో గర్వకారణం. యువత ఆలోచనలే దేశ నిర్మాణానికి బలమైన పునాదులు. నేటి తరం విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ, సరికొత్త దృక్పథం ఉన్నాయన్నారు. వారికి సరైన మార్గదర్శకత్వం, చేయూత లభిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, మన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులకు, ముఖ్యంగా యువతులకు గొప్ప స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారన్నారు. గతంతో పోలిస్తే విద్యా రంగంలో మౌలిక వసతులు, సాంకేతిక అవకాశాలు విప్లవాత్మకంగా మెరుగయ్యాయని. విద్యార్థులు ఈ వనరులను సద్వినియోగం చేసుకొని సమాజ హితం కోసం తమ వంతు కృషి చేయాలి. యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ఇలాంటి వేదికలను కల్పిస్తున్న ప్రభుత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ "ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం భారతదేశం. మన దేశ అభివృద్ధి, ఆర్థిక పరిపుష్టి పూర్తిగా యువత తీసుకునే నిర్ణయాలు, చూపే చొరవపైనే ఆధారపడి ఉన్నాయని, రాబోయే తరాల గమనాన్ని, గమ్యాన్ని తిరగరాయగల శక్తి ఒక్క యువతరానికి మాత్రమే సొంతం అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ, ఈ అవగాహన సదస్సును ప్రారంభించేందుకు మన కళాశాలకు ప్రాధాన్యతనిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. నిరంతరం నేర్చుకునే తపనను అలవర్చుకున్నప్పుడే ప్రపంచ పోటీని తట్టుకొని నిలబడగలరన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ పి జి కళాశాల డీన్ ఎ ఎస్ ప్రగతి, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



# కడప మేయర్ రేసులో సుంకర శ్రీనివాస్ పేరు?



**కడప, నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 16:** కడప నగర మేయర్ పదవికి కూటమి తరపున జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ పేరును పరిశీలిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే దీనిపై కూటమి నాయకత్వం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. నగరంలో వ్యాపార రంగంలో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వివిధ వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం, స్థానికంగా పరిచయాలు ఉండటం వంటి అంశాలను ఆయనకు అనుకూలంగా కొందరు రాజకీయ పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. అలాగే సామాజిక సమీకరణాలు, స్థానిక రాజకీయ పరిస్థితులు, అభ్యర్థి వ్యక్తిగత పరిచయాలు వంటి అంశాలు కూడా అభ్యర్థిత్వ నిర్ణయంలో కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల కడప మేయర్ పదవిపై పలువురు ఆశావహుల పేర్లు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న నేపథ్యంలో సుంకర శ్రీనివాస్ పేరు కూడా చర్చకు రావడం ఆసక్తికరంగా మారింది. మేయర్ అభ్యర్థిత్వంపై కూటమి నాయకత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**కడప నంది పత్రిక ప్రతినిధి , సెప్టెంబర్ 16:** ఖాజీపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (పీ్ఐణా)లో ముసాయిదా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో మండల పరిధిలో ప్రతిపాదించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల వివరాలను వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రదేశం, ఓటర్లకు అందుబాటులో ఉండే సౌకర్యాలు తదితర అంశాలపై ప్రతినిధులతో చర్చించారు. సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను పరిశీలించి అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వామివారి లడ్డూకు రూ.2.80 లక్షల రికార్డు ధర



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 16** ఖాజీపేట మండలం త్రిపురవరం గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంపాటలో రికార్డు ధర పలికింది. గ్రామానికి చెందిన మీగడ హరి కేశవరెడ్డి వినాయకుడి లడ్డూను రూ. 2,80,000 లకు దక్కించుకున్నారు. మండల చరిత్రలో వినాయకుడి లడ్డూకు పలికిన అత్యధిక ధర ఇదే కావడం విశేషం. వేలంపాటలో భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే మన ఏకైక లక్ష్యం

**ఎన్ఎండీ ఫిరోజ్**

**పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కౌన్సిలర్లుగా గెలిపించే బాధ్యత మాది**

**ఫరూక్ కొడుకులు ఎన్నడూ తప్పుడు పనులు చేయరు : ఎన్ఎండీ ఫిరోజ్**

**అబద్ధపు ప్రచారాలు, ఫేక్ వార్తలను నంద్యాల ప్రజలు నమ్మరు**

**ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరించే వారికే ఓట్లు సినిమా డైలాగులు పనిచేయవు**

**నంద్యాల టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, బూత్, వార్డు ఇన్‌ఛార్జ్‌ల సన్నాహక సమావేశం**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 16 ( నంది పత్రిక )** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నంద్యాల మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు . నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మునియార్ ఖలీల్ అధ్యక్షతన నిర్వహించిన నంద్యాల టౌన్ క్లస్టర్, బూత్, వార్డు ఇన్‌ఛార్జ్‌లతో ఆయన విస్తృత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాబోయే కౌన్సిలర్లను, నాయకులను, మహిళా ప్రతినిధులను ఉద్దేశించి ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ మరో నెల రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, మనమంతా అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 20 సంవత్సరాల తర్వాత నంద్యాల మున్సిపల్ పీఠంపై టీడీపీ జెండా ఎగరేయడమే మన లక్ష్యమన్నారు. గత రెండేళ్లుగా రాత్రింబవళ్లు పార్టీ కోసం శ్రమించిన నాయకులు, కార్యకర్తలను కౌన్సిలర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తమపై కొందరు కుట్రపూరితంగా ఫేక్ వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. "ఫరూక్ గారి కుటుంబం, ఆయన కొడుకులు ఎన్నడూ తప్పుడు పనులు చేయరు, తప్పు చేసేవారిని ప్రోత్సహించరు అని తేల్చి చెప్పారు. ఎవరి ఆస్తులను లాక్కోలేదు, ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టలేదు" అని ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్ని అసత్యాలు రాసినా, ప్రచారం చేసినా ప్రజాక్షేత్రంలో ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు . వైసీపీ నేతలు నియోజకవర్గంలో ఎప్పుడూ అందుబాటులో ఉండరని, ఎన్నికల ముందు మాత్రమే వచ్చి రెండు మాటలు మాట్లాడి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. తాము మాత్రం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల పిలుపునకు అర్ధరాత్రయినా స్పందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పెన్షన్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు . పెండింగ్‌లో ఉన్న అంతర్గత రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. "ఇది సినిమా కాదు... డైలాగులు చెప్పి, మీసాలు తిప్పితే ఇక్కడ ఓట్లు పడవు. ప్రజల్లో ఉండి పని చేసి చూపిస్తేనే ఓట్లు వేస్తారు అని అన్నారు . పులులు, సింహాలు లాంటి మాటల డ్రామాలు కట్టిపెట్టి ప్రజా సేవ చేయాలి" అని హితవు పలికారు. టీడీపీ నాయకులు , కార్యకర్తలు వార్డుల్లో ప్రతి ఇంటికీ వెళ్లాలని, అవసరమైతే వందసార్లైనా ప్రతి గడప తొక్కి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ ఉదయం 5 గంటలైనా, రాత్రి 10 గంటలైనా వార్డుల్లో ఉండేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగి నంద్యాలలో తిరుగులేని విజయం సాధించాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వార్డు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగన్న మాదిగపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి: నక్కీ శ్రీకాంత్

**"నీవు మా స్థలాన్ని కొనడానికి మొగోడివయ్యావా? నీవెంత? నీ కులం ఎంత? నీకు ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి నిర్ణయం తీసుకుంటావు?"**

**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 16** డోన్ మండలంలోని చనుగొండ్ల గ్రామంలో నాగన్న మాదిగపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్,పట్టణ కమిటీ సభ్యులు చిన్న రహిమాన్, అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చనుగొండ్ల గ్రామానికి చెందిన తలారి రాజు, తలారి వెంకటేష్‌లకు చెందిన ఇంటి స్థలాన్ని గిరిపోగుల నాగన్న మాదిగ దంపతులు కొనుగోలు చేసేందుకు కొంత మొత్తాన్ని అడ్వాన్స్‌గా ఇచ్చి, స్థలం కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ స్థలం విషయమై మాట్లాడుకోవడానికి రావాలని నాగన్న దంపతులను పిలిపించుకున్న తలారి రాజు, తలారి వెంకటేష్‌లు.. "నీవు మా స్థలాన్ని కొనడానికి మొగోడివయ్యావా? నీవెంత? నీ కులం ఎంత? నీకు ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి నిర్ణయం తీసుకుంటావు?" అంటూ కులం పేరుతో దూషిస్తూ, కర్రలు తీసుకొని కూర్చుని ఉన్న నాగన్నపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారని తెలిపారు. తన భర్తను కొట్టవద్దంటూ నాగన్న భార్య అడ్డుపడగా, ఆమె ఒక మహిళ అని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో దూషిస్తూ ఆమెపై కూడా దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. అనంతరం నాగన్నపై తలారి రాజు, తలారి వెంకటేష్‌లు కర్రలతో దాడి చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా దళితులపై దాడులు కొనసాగడం, ఇంకా అంటరానితనం కొనసాగుతుండటం పాలక ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని నక్కీ శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు కొనసాగు తున్నాయని, అయితే ప్రభుత్వంలోని పాలకులు మాత్రం దళితుల ఆత్మగౌరవం, రక్షణ గురించి మాట్లాడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. దళితుల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాలు కొంతమంది చేతుల్లో చుట్టాలుగా మారడం దురదృష్టకరమని విమర్శించారు. నాగన్నపై జరిగిన దాడికి పాల్పడిన వారిని రక్షించేందుకు అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రయత్నించడం మరింత దుర్మార్గమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దళితులకు తగిన రక్షణ కల్పించాలని, గిరిపోగుల నాగన్న మాదిగపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. దళితుల రక్షణకు సంబంధించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేసి, కుల వివక్షకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో దళితుల రక్షణ కోసం, అంటరానితనం మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.




# హోటళ్లు, రెస్టారెంట్లలో తప్పనిసరి సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదు..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**వినియోగదారుల ఇష్ట ప్రకారమే చెల్లింపు ఉండాలి**

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 16 నంది పత్రిక:** హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు తదితర సంస్థల్లో వినియోగదారుల నుంచి తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని.. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ జారీ చేసిన నిబంధనలను సంబంధిత సంస్థలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. 2022 జూలై 4న కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ హోటళ్లు, రెస్టారెంట్లలో సర్వీస్ ఛార్జీ వసూలుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఛార్జీకి సంబంధించిన నిబంధనలపై హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కేంద్రం కోరిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులపై అనవసరమైన రుసుములు వేయకుండా, బిల్లింగ్‌లో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు తమ బిల్లుల్లో సర్వీస్ ఛార్జీని ముందుగానే కలిపి వసూలు చేయరాదని తెలిపారు. వినియోగదారుడు స్వచ్ఛందంగా చెల్లిస్తే తప్ప, సర్వీస్ ఛార్జీని తప్పనిసరి చేయకూడదన్నారు. సర్వీస్ ఛార్జీ పేరుతో కాకుండా ఇతర పేర్లతో వసూలు చేసినా, అది సర్వీస్ ఛార్జీ కిందకే వస్తుందని తెలిపారు. సర్వీస్ ఛార్జీ చెల్లించలేదనే కారణంతో వినియోగదారుడిని హోటల్ లేదా రెస్టారెంట్‌లోకి అనుమతించకుండా ఉండటం, సేవలు అందించకపోవడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. వినియోగదారుడు ఏ సేవకు ఎంత చెల్లించాలో బిల్లులో స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే సర్వీస్ ఛార్జీకి బదులుగా 'సిబ్బంది సంక్షేమ రుసుము', 'ఉద్యోగుల సంక్షేమ రుసుము', 'సర్వీస్ ఫీజు', 'హాస్పిటాలిటీ ఛార్జీ' వంటి పేర్లు పెట్టి తప్పనిసరిగా డబ్బు వసూలు చేసినా, దానిని సర్వీస్ ఛార్జీగానే పరిగణిస్తామని తెలిపారు. పేరు మార్చినంత మాత్రాన నిబంధనల నుంచి తప్పించుకునే అవకాశం లేదన్నారు. సర్వీస్ ఛార్జీని ఆహార బిల్లులో కలిపి, దానిపై వస్తు సేవల పన్ను విధించకూడదని కూడా నిబంధనల్లో స్పష్టం చేసినట్లు తెలిపారు. వినియోగదారులు తమకు ఇచ్చే బిల్లును జాగ్రత్తగా పరిశీలించాలని, అదనంగా ఏదైనా రుసుము వసూలు చేస్తున్నారా లేదా అన్నది గమనించాలని సూచించారు. వినియోగదారుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు నిబంధనలను పాటిస్తూ వినియోగదారులకు స్పష్టమైన బిల్లులు ఇవ్వాలని, ఎలాంటి బలవంతపు సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.



# యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి టీజీ భరత్

### ఓర్వకల్లులో భారీ పెట్టుబడులకు చర్యలు సెమీకండక్టర్, ఫుడ్ పార్క్ పరిశ్రమలకు ప్రోత్సాహం

**కర్నూలు సిటీ నంది పత్రిక** యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాను ఎంపీ బస్తీపాటి నాగరాజుతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం లభించిందని, పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయని వెల్లడించారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చడం ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పడి, యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కర్నూలు జిల్లా వనరులు, భౌగోళిక అనుకూలతలను సద్వినియోగం చేసుకుని ఓర్వకల్లు ప్రాంతానికి సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఐఎస్‌ఎం పాలసీ కింద అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు లభిస్తే ఓర్వకల్లులో సుమారు రూ.23 వేల కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానికంగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఓర్వకల్లులో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని రిలయన్స్ ప్రతినిధులతో చర్చలు జరిపి కర్నూలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించామని తెలిపారు. రిలయన్స్ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో మరో ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కర్నూలు జిల్లాకు ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పైలట్ శిక్షణ పొందాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా యువత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల డీన్ శౌరుల్, తదితరులు పాల్గొన్నారు.




# జీఎన్ఆర్ హాస్పిటల్‌లో ఘనంగా అన్నదాన వితరణ

**వినాయక చవితి వేడుకల్లో భాగంగా మూడవ రోజు ప్రత్యేక పూజలు**

**రైతన్నలు బాగుండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థన**

**హాస్పిటల్ ఎండీ డాక్టర్ జి. నాగేశ్వరయ్య ఆధ్వర్యంలో 200 మందికి భోజన సదుపాయం**




**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్ వద్ద గల జీఎన్ఆర్ హాస్పిటల్‌లో వినాయక చవితి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. నాగేశ్వరయ్య గారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 200 మంది రోగులు, వారి సహాయకులు, స్థానికులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ డాక్టర్ జి. నాగేశ్వరయ్య మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఆసుపత్రిలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని మూడవ రోజున ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు, వారి సహాయకులకు ఆకలి తీర్చేందుకు ఈ అన్నదాన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజానికి వెన్నెముక అయిన రైతన్న బాగుంటేనే దేశం, సమస్త రంగాలు బాగుంటాయని అన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఘ్నేశ్వరుడు కరుణించి, వరుణ దేవుని అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, రైతుల కష్టాలు తీరి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు చేసి ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఆర్ ఛారిటబుల్ సొసైటీ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కె. కళా సౌందర్య, మేనేజర్ శివ, ఇన్‌ఛార్జ్ కుమార్, సిబ్బంది టి. నరసింహ, బాషా, రాము, సతీష్, రేణుకతో పాటు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.




# భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

### ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ ,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాజధాని అమరావతి ప్రాంతమైన విజయవాడలో భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతిని పూర్తిస్థాయి అధికార లాంఛనాలతో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 17/09 /2026. గురువారం ఉదయం 10 గంటలకు జరుపుటకు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, బీసీ మంత్రివర్యులతో పాటు మిగిలిన శాఖల మంత్రులు స్థానిక ఎంపీ స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ ,జిల్లా కలెక్టర్ పాల్గొంటారు ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను.

# గణేష్ లడ్డూ వేలంలో లడ్డూను దక్కించుకున్న ముస్లిం సోదరుడు



**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 16** వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వేళ డోన్ పట్టణంలో నెహ్రూ నగర్ లో మత సామరస్యానికి ప్రతికగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. నెహ్రూ నగర్ శారదా కాన్వెంట్ ఆటో స్టాండ్ సభ్యుల ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ముస్లిం సోదరుడు పాల్గొని గణేష్ లడ్డూను దక్కించుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. గణేష్ లడ్డూ వేలంపాటలో ఫాతిమా స్టూడియో ఫోటోగ్రాఫర్ బాబా ఉత్సాహంగా పాల్గొని రూ 18,500 లకు లడ్డును తగ్గించుకున్నారు. వినాయక చవితి పండుగ ల ప్రజలందరికీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఐక్యతను చాటు తాయని, పరస్పరం గౌరవించుకుంటూ పండుగలను జరుపుకోవడం ద్వారా సమాజంలో సోదర భావం మరింత బలపడుతుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆటో స్టాండ్ సభ్యులు స్థానిక ప్రజలు స్నేహితులు అభినందించారు.

# వీఆర్‌ఏల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

**వీఆర్‌ఏలకు పేస్కేలు ఇవ్వాలి**

**అర్హులైన వీఆర్‌ఏ లకు ప్రమోషన్స్ కల్పించాలి**

**ప్రమోషన్ కోటాను 30% నుండి 70% పెంచాలి**




**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 16** డోన్ పట్టణం రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకులు కమిటీ పిలుపుమేరకు వీఆర్‌ఏలు నేరవధిక సమ్మె బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఏ వి ఆర్ ఏలకు పేస్కేల్ ఇవ్వాలని, అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్లు కల్పించాలని, నామిని గా పని చేస్తున్న వారిని వీఆర్‌ఏలుగా నియమించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కశెట్టి సుబ్బమ్మ బాలాజీ కళ్యాణమండపంలో విశ్వ సంరక్షక మహాగణపతి హోమం



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16. (నంది పత్రిక ):** నంద్యాల కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణమండప దేవస్థానం శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవములు 40వ వార్షికోత్సవముల లో బాగంగా బుధవరం విశ్వ సంరక్షక మహాగణపతి హోమాన్ని ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో నిర్వహించినట్లు వినాయక చవితి నిర్వహకుడు కశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 జంటలు ఈ హోమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. వరుణయజ్ఞం, మహాగణపతి యాగం నవగ్రహోమం,విశ్వశాంతి సంరక్షణ యాగం వాన కురవాలి రైతులు పాడిపంటలతో సంతోషం గా ఉండాలి, భారత దేశం ప్రపంచ స్థానంలోనే అగ్రస్థానంలో ఉండాలి ప్రజలు అందరు ధన ధాన్యాలతో సంతోషంగా ఉండాలని ఈ హోమం నిర్వహించామన్నరు. హోమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు 12వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖండే శ్యామసుందర్ లాల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పసపుల రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ ,వినాయక చవితి నిర్వహకుడు కశెట్టి చంద్రశేఖర్ కమిటీ సభ్యులు నల్లగట్ల నరసింహారావు,కొప్పెర్ల శ్రీనివాసులు,లగిశెట్టి నవీన్ కుమార్,పసపుల శివ సాయి, చిలమకూరు రవితేజ,సుబ్రహ్మణ్యం మలిపెద్ది శ్రీకాంత్, నారాయణ ధీరజ్ బొగ్గరపు వంశీకృష్ణ, అభి, అడ్డగళ్ల చంద్రశేఖర పాల్గొన్నారు.

# పత్తికొండ అర్బన్ సీఐ జయన్నపై చర్యలు తీసుకోండి

**ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు వినతిపత్రం సమర్పించిన ఏపీయూడబ్ల్యూజె**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** పత్తికొండ విశాలాంధ్ర రిపోర్టర్ ఎం నాగరాజు పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా స్టేషన్ నుంచి మెడపట్టి బయటకు గెంటేసిన అర్బన్ సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలని, ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎస్పీని కలసిన వారిలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు భాష్యం మధు సుధన్, జిల్లా కోశాధికారి అంజి, సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# జూపాడుబంగ్లా మండలంలో సీఎం ఎఫ్ఆర్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**మండలంలోని వివిధ గ్రామాల బాధితులకు**

**రూ 2,71,064 ల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ.**

**బాధితులు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి... గిత్త.**

**జూపాడుబంగ్లా ,సెప్టెంబరు ::16 :( నంది పత్రిక ):** జూపాడుబంగ్లా మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని అనారోగ్య బారినపడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి స్థానిక ఎమ్మెల్యే సిఫారసుతో మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య బుధవారం తాసిల్దార్ కార్యాలయం నందు బాధితులకు చెక్కులు అందజేశారు. తాటిపాడు గ్రామానికి చెందిన షేక్ దౌలత్ బి అనే బాధితురాలికి రూ 24,508ల చెక్కును అలాగే తాటిపాడు చెందిన కురువ చైతన్య కి రూ 47,547లు, మరియు మొల్ల హుస్సేన్ బి కి రూ 15,542 ల చెక్కును అందజేశారు. అలాగే తరిగోపుల గ్రామానికి చెందిన జి మనోధర్ రూ 41,608లు, దూదేకుల నూర్జహాన్ కి రూ 40,084 లు, చెక్కులను పంపిణీ చేశారు. 80 బన్నూరు గ్రామానికి చెందిన కే భారతమ్మకు రూ21,795 మరియు జి.మల్లేశ్వరి రూ23,920 చెక్కులు పంపిణీ చేశారు. జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన షేక్ నూరుల్లా రూ35,961, మరియు చాకలి రితిక్ కు రూ20,100 చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ వివిధ రోగాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. బాధితులు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేసిన నిధులను తమ ఆరోగ్యలకే ఖర్చు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి , పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, కట్ట పరమేశ్వర్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి, ఎంపీపీ విద్య నీలమ్మ,తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ ముందడి నారాయణరెడ్డి, బి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మద్దూరు సుధాకర్, దూదేకుల షాలు, పి.లింగాపురం నాగిరెడ్డి, తాటిపాడు మాజీ గ్రామ సర్పంచ్ జి. శ్రీనివాసుల గౌడ్, మాజీ ఎంపీటీసీ పి. పల్లె నాగిరెడ్డి, జంగాల పెద్దన్న, మండల అధికారులు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, డిప్యూటీ తాసిల్దారులు పి. సత్యదీప్, ఎన్. నాగన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రబాబు, హౌసింగ్ ఏఈ జ్యోతి, ఏపీవో రేష్మ, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటమి తర్వాత మతిభ్రమించినట్లు మాట్లాడటం సరికాదు

**అభివృద్ధిపై మాట్లాడే ముందు**

**మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏమి**

**అభివృద్ధి చేశావని మాట్లాడుతున్నావ్**

**కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు**

**గుడిసె ఆది కృష్ణమ్మ**

**కర్నూల్ సిటీ నందిపత్రిక** ఓటమి తర్వాత మతిభ్రమించినట్లు మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మరియు టీడీపీ నాయకులు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి గురించి మాట్లాడుతున్న సాయి ప్రసాద్ రెడ్డి, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదోని నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్న నాయకత్వాన్ని విమర్శించే ముందు గతంలో తాము ప్రజలకు ఎంత అందుబాటులో ఉన్నామో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛగా తమ సమస్యలు చెప్పుకునే పరిస్థితులు లేకపోయాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ, శాంతి, భద్రతతో పాటు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులకు చెప్పుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఎదగడం కొందరికి ఇష్టం లేదా? బీసీలు రాజకీయంగా ఎదగకూడదా? అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం, అన్ని వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం లేదని, అభివృద్ధిపై మాట్లాడే ముందు గతంలో తమ పాలనలో చేసిన పనులపై ప్రజలకు సమాధానం చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కురువ కార్పోరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, టిడిపి నాయకులు ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డి, సాదీ రావుఫ్, రామచంద్ర, మాధవ, ఓంకార్, బజారప్ప, బంగారు బాబు,మల్లికార్జున, దేవేంద్ర, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# చోరీ కేసులను ఛేదించిన కర్నూలు పోలీసులు

**సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితురాలు అరెస్ట్**

**30 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**

**కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, మంత్రాలయం, పాణ్యం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన నాలుగు చోరీ కేసుల ఛేదన**

**కేసులను ఛేదించిన పోలీసు బృందాలను అభినందించి రివార్డులు అందజేసిన... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**




**కర్నూల్ సిటీ నంది పత్రిక** రద్దీగా ఉండే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని మహిళల హ్యాండ్ బ్యాగుల నుంచి బంగారు ఆభరణాలను చోరీ చేస్తున్న నిందితురాలిని కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద నుంచి మొత్తం 30 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని ఓ మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి సుమారు 24 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. తిరుపతికి చెందిన బాధితురాలు అనంతపురంలో వివాహ కార్యక్రమానికి హాజరైన అనంతరం మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి దర్శనం కోసం వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆరాధనోత్సవాల సమయంలో మంత్రాలయానికి రోజుకు సుమారు 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో పోలీసులు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. చోరీ ఎక్కడ, ఎప్పుడు జరిగిందనే దానిపై స్పష్టమైన ఆధారాలు లేకపోవడంతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. బాధితురాలు ప్రయాణించిన మార్గం, ఆమె కదలికలను పరిశీలించడంతో పాటు మంత్రాలయం మఠం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. క్రైమ్ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి ఏర్పాటు చేసిన అదనపు సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా మారాయి. వాటి ఆధారంగా అనుమానితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీకి పాల్పడినట్లు వెల్లడైందని ఎస్పీ తెలిపారు. విచారణలో బస్టాండ్, బస్సులు తదితర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు తెలియకుండా హ్యాండ్ బ్యాగుల నుంచి పర్సులు, బంగారు ఆభరణాలను చోరీ చేసిన మరో మూడు ఘటనల్లోనూ ఆమె ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విధంగా కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, మంత్రాలయం, పాణ్యం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం నాలుగు చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. పై నాలుగు కేసుల్లో చోరీకి గురైన బంగారు ఆభరణాల్లో మొత్తం 30 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. బాధితురాలి భర్త టీటీడీలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీటీవీలు కీలకం ఈ కేసుల ఛేదనలో సీసీటీవీ కెమెరాలు కీలక ఆధారాలుగా నిలిచాయని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు, వ్యాపారులు, ఉత్సవాల నిర్వాహకులు తమ ప్రాంగణాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రద్దీ ప్రదేశాల్లో ప్రజలు తమ బ్యాగులు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. చోరీకి గురైన బంగారు ఆభరణాలను ఒక్క గ్రాము కూడా తగ్గకుండా పూర్తిగా రికవరీ చేసిన పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కేసుల ఛేదనలో కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాల నరసింహులు, హెచ్‌సీలు బి. శ్రీనివాసులు, నాగరాజు, పీసీలు శేఖర్, కృష్ణ, పరమేశ్వరుడు, వీరబాబు తదితరులు కీలకంగా పనిచేశారు. ఈ మీడియా సమావేశంలో కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహ పాల్గొన్నారు.

# తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్ఏల నిరవధిక సమ్మె



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 16:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ రెవెన్యూ సహాయకులు (వి ఆర్ ఏ లు) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈరోజు 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. బండి ఆత్మకూరు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల వీఆర్ఏలు బుధవారం సమ్మెలో పాల్గొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. తెలంగాణ తరహాలో వీఆర్ఏలందరికీ పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఏలందరికీ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద వీఆర్వో లుగా పదోన్నతులు కల్పించాలని అన్నారు. మరణించిన వీఆర్ఏల స్థానంలో వయస్సుతో సంబంధం లేకుండా వారి నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని కోరారు. వాచ్‌మెన్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ పోస్టులను ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని, జారీ చేసిన జీవో నంబర్ 402ను రద్దు చేసి, అర్హులైన వీఆర్ఏలకు ఆయా పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బండి ఆత్మకూరు మండల వీఆర్ఏలు కోరారు. డిమాండ్లు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.




# వినాయక మండపాలను సందర్శించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు నియోజకవర్గ పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా కోడుమూరు టౌన్, గూడూరు టౌన్ మరియు పెంచికలపాడు వినాయక మండపాలను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్న విఘ్నాలు తొలగించి విజయాలు చేకూరాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి నిర్వాహకులు, స్థానిక నాయకులతో మాట్లాడి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై సంబంధిత కమిటీ వారికి మరియు అధికారులకు సూచనలు చేశారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రజలకు పిలుపునిచ్చారు. నిమజ్జన కార్యక్రమం కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తదనంతరం అక్కడ ఉన్న భక్తులకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లెప్రసీ సర్వే ఆన్లైన్ వర్క్ ఆశాలకు మినహాయింపు ఇవ్వాలి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . (నంది పత్రిక ):** లెప్రసి సర్వే,మరియు ఆన్లైన్ వర్క్ ఆశాలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ బుధవారం అర్ధరాత్రినంద్యాల ఇన్చార్జి డి ఎం హెచ్ ఓ డాక్టర్ శారదా భాయ్ కి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి రమణకుమారి జిల్లా అధ్యక్షురాలు జి నాగమణి సిఐటియు జిల్లా కార్యదర్శులు వెన్న బాల వెంకట్ నంద్యాల జిల్లా ఆశ యూనియన్ నాయకురాలు కోశాధికారి కృపావతి, వెంకటేశ్వరమ్మ ,వెంగమ్మ, సువర్ణ వరలక్ష్మి, భాగ్యమ్మ, సుమలత, నజరునిసా, శివమ్మ, సుధా ,సీతమ్మ, శిరోమణి, చెన్నమ్మ లతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి రమణకుమారి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పరిధిలో 11/ 9/ 2026 నుండి 24/ 9/ 2026 వరకు జరిగే లెప్రసీ కేస్ డిటెన్షన్ క్యాంపియన్ సర్వేలో ప్రతి వ్యక్తికి క్రియేట్ చేసి ఓటిపి ద్వారా ధ్రువీకరణ చేసే విధానాన్ని ఈ సర్వేలో కొత్తగా ప్రవేశపెట్టారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ నుండి ఎన్సీడీసీ సర్వే లాంటి వి మరియు సచివాలయ శాఖ నుండి అనేక సర్వేలను ఓటీపీ విధానాన్ని పదేపదే నిర్వహించడం వలన మరియు వీడియో ద్వారా ఓటిపి నుంచి జాగ్రత్తలు వింటున్న కారణంగాను ప్రజల నుండి ఓటిపి చెప్పటానికి వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని అదేవిధంగా నెట్వర్క్ ఇబ్బందులు మొబైల్స్ మోరాయించడంతోను అదనపు సమయం ఆశాలపై మానసిక ఒత్తిడి పెరుగుతుందని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉద్యోగులపై పనిభారం మానసిక ఒత్తిడి పెరగకుండా సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి ఐడి క్రియేషన్ ఓటిపి విధానం నుండి ఇవ్వాలని లేని పక్షంలో ఆన్లైన్ చేసే విధానానికైనా మార్పు చేయాలని వారు అన్నారు. ఇప్పటికైనా ఆశాలపై పని భారం తగ్గించి వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



# వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ దీక్ష కార్యక్రమం.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 16 (నంది పత్రిక):** వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రుద్రవరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు ఎస్ హుస్సేన్ భాష, ఉపాధ్యక్షులు శ్రీనివాసు, కోశాధికారి సుధాకర్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16 నుంచి తాసిల్దార్ కార్యాలయం ఎదుట సహాయ నిరాకరణ ఉద్యమం దీక్ష శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. వీఆర్ఏలకు కనీస వేతనం అమలు చేయాలని, నామినీలకు వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని తదితర డిమాండ్లతో దీక్ష శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# పెన్షన్లను తీసుకొని తాగుతున్నారు అని మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలు వెనక్కి తీసుకోవాలి


**-పెన్షన్ దారులను అవమానించడం సరైనది కాదు**

**-సిపిఎం డిమాండ్**




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . (నంది పత్రిక ):** పెన్షన్ల ను తీసుకోని తాగుతున్నారు అంటూ కలెక్టర్లతో జరిగిన మీటింగ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు సరైంది కాదు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వము అధికారంలోకి రాకముందుకు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్గా అమలు చేసి చూపించామని ప్రగల్భాలు పలుకుతున్నారని ముఖ్యంగా గత రెండున్నర సంవత్సరాల కాలంలో పెన్షన్ దారులు లక్షలాదిమంది ఎప్పుడు ఎప్పుడు అవకాశం వస్తుందా అని చూస్తే కేవలం పది రోజులు మాత్రమే అవకాశం ఇచ్చి అప్లై చేసుకోండని చెప్పడం చాలా దుర్మార్గమని గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలు లేకపోవడం వలన ఇప్పుడు మున్సిపాలిటీ పంచాయతీ ఎలక్షన్లు దగ్గర పడుతుండడంతో ప్రజలకు ఏదో ఒకటి చేసి మళ్లీ మభ్య పెట్టేందుకు పెన్షన్ పథకాన్ని అప్లై చేసుకోండి అని పది రోజులు మాత్రమే సమయం ఇవ్వడం సరైనది కాదని సిపిఎం పార్టీగా ఈ నెల చివరి వరకు అర్హులైన పెన్షన్ దారులందరూ అప్లై చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు గత వైసిపి ప్రభుత్వ హాయంలో అమ్మఒడి పథకం ఇస్తూ నాన్నబుడ్డిని కొనుక్కునేందుకు ప్రోత్సహిస్తుందని ఎద్దేవా చేశారని నేడు అదే విధంగా పెన్షన్ పథకాన్ని ప్రజలందరికీ పెద్ద ఎత్తున మేము ఇస్తున్నామని ప్రతినెల పండగలాగా జరుపుకోవాలని వందల కోట్లు దుర్వినియోగము చేయడం జరుగుతుందని, ఇప్పుడు మళ్లీ మరికొంతమందికి ఇవ్వవలసి వస్తుంది అని అక్కర్సో ప్రజల పైన లేనిపోని అబండాలను వేయడం సరైనది కాదని ప్రజలకు ఏ విధంగా సంక్షేమ పథకాన్ని దూరం చేయాలి అనే దూర్బుదితో ముఖ్యమంత్రి మాటలు ఉన్నాయని గతం నుండి చూస్తే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరు చెబితే ప్రజా సంక్షేమం కోసం ఏ ఒక్క పథకము గుర్తు రాదని, ప్రజలకు సంక్షేమం కోసము ఏమాత్రం టిడిపి ప్రభుత్వం పనిచేయదని మళ్లీ రుజువైందని కేవలం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ఊడిగం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పాలన ఉందని అన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతున్నామని మహానాడులో వేదిక పైన చెప్పడం పరిపాటు గా మారిందని మహానాడులో చెప్పిన విధంగా ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీఆర్ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని కానీ కుటుంబం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన మద్యం పాలసీని ఏర్పాటు చేస్తామని చెప్పి పట్టణాలకే కాకుండా గ్రామాలకు విస్తరించేలా పాలసీని మొదలుపెట్టి వీధికి ఒక బెల్ట్ షాపును పెట్టుకునేలా రాష్ట్రంలో పాలన ఉందని మహిళలు కూటమి ప్రభుత్వాన్ని చీదరించుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల స్టంట్ కోసమే పథకాలను ప్రవేశపెడతారని మరోసారి రుజువైందని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

# కోటేష్ కుంచె నుండి ప్రధాని మోదీ పెయింటింగ్.





**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . (నంది పత్రిక ):**

నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76 వ జన్మదినం సందర్భంగా ఆయన పొట్రాయిట్స్ చిత్రాలను కాన్వాస్ పై ఆయిల్ కలర్స్ (తైలవర్ణం ) లో అద్భుతం గా వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఓకే చిత్రంలో మోదీ బాల్యం లో, యవ్వనంలో, రాజకీయ రంగ ప్రవేశంలో, ప్రధాని హోదాలో ఎలా వున్నారో చిత్రంలో చూపించాను. అలాగే తన తల్లి ఆశీస్సులు తీసుకున్నట్లు, మోదీ మాతృమూర్తి తన బిడ్డను ఆప్యాయంగా దీవిస్తూన్నట్లు వేసాను. మోదీ అభిమానంతో ఈ చిత్రాన్ని వేసాను.

మోదీ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలో ప్రధాని హోదాలో అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. ఒక పక్క చదువు సాగిస్తూ తన తండ్రి నడిపే టీ స్టాల్ వద్ద తండ్రి సాయం చేసేవారు. ఆ తర్వాత తానే ఒక టీ స్టాల్ కూడా నడిపారు. ఎన్నో కష్టాలు అనుభవించారు. ఈ కష్టతరమైన అనుభవాలే తనలో పబ్లిక్ లైఫ్ పై అవగాహన పెంచుకున్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో చేరి పూర్తి స్థాయిలో ప్రచారక్ గా పనిచేశారు. 1987 లో భారతీయ జనత పార్టీ చేరారు. 2001 నుండి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రి గా చేసారు. అంటే 4 సార్లు చేసారు. 2014 ఎన్నికల్లో బీజేపీ ని భారీ విజయంనకు నడిపించి తొలిసారి భారత ప్రధాని మంత్రి బాధ్యతలు స్వీకరించారు. 2019 లో రెండో సారి ప్రధాని అయ్యారు. 2024 మూడో సారి కూడా ప్రధాని అయ్యారు. ఇలా 3 సార్లు ప్రధాని హోదాలో వున్నారంటే దాని వెనక ఆయన కృషి, క్రమశిక్షణ, పట్టుదల మరియు ప్రజలు ఆయన పై వున్న నమ్మకం. ఎన్నో ప్రయోజన పథకాలు పెట్టారు. మంచి ప్రధానిగా రుజువు చేసుకున్నారు. మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ చిత్రాలు వేసాను. మోదీ ఆయురారోగ్యాలతో ఆ భరత మాత ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 4 వీల్ చైర్ ల పంపిణీ

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . (నంది పత్రిక ):** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్. ఏ .విజయభాస్కర్ రెడ్డి ఆర్థిక సహకారంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 2 వీల్ చైర్లు, డి సుబ్బమ్మ ( తమ్మడపల్లె) కి కమల్ భాష ( ఆర్టీసీ బస్టాండ్ )సమీపంలో నివాసముండే వారికి వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సుధా. ప్రసాద్ రెడ్డి పి.డి.జి శ్రీరామ్ మూర్తి అసిస్టెంట్ గవర్నర్ దండే దస్తగిరి దాత డాక్టర్. ఏ.విజయభాస్కర్ రెడ్డి కైలాస నాథ్ రెడ్డి లక్ష్మీనారాయణ వివేకానంద రెడ్డి పాల్గొనడం జరిగింది.



## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 37 మంది లబ్ధిదారులకు రూ.37.53 లక్షల ఆర్థిక సాయం

### మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ



**కర్నూలు సిటీ నంది పత్రిక** ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ యఫ్ ) ద్వారా కర్నూలుకు చెందిన 37 మంది లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ అంద జేశారు. మొత్తం రూ.37,53,439 విలువైన ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందింది. ఈ సందర్భంగా కదు మహమ్మద్ వసీమ్ ఇక్బాల్‌కు రూ.63,799, ఎ. నాగార్జున రెడ్డికి రూ.1,19,575, బర్రెంకల నాగరాజుకు రూ.1,82,188, జె. శ్రీనివాసులుకు రూ.59,029, దోకూరు వెంకటేశ్వర్లుకు రూ.56,074, సయ్యద్ ఫహద్ పీర్‌కు రూ.83,793, అవుల ఉమాదేవికి రూ.42,679, పద్మావతికి రూ.34,595, షేక్ ముబారక్‌కు రూ.44,800, సంధ్య ప్రియ దర్శినికి రూ.34,795, కాశిపోగు నరసమ్మకు రూ.20,000, కలశపురం మోహన్ రావుకు రూ.63,734, బోటికొల్ల శ్రీరాములుకు రూ.30,000, ఉన్ని కురువ నాగరాజుకు రూ.25,000, ఎం. అన్విత శ్రీకి రూ.52,057, జి. లక్ష్మీదేవికి రూ.58,734, గనమూరీ స్నేహలతకు రూ.14,941, నీలి సత్యమ్మకు రూ.23,200, వేముల శివ నాగ ప్రసాద్‌కు రూ.56,734, షేక్ మాలిక్ బాషాకు రూ.89,520, పార్వతి దేవికి రూ.40,437, పేట వెంకటేశ్వర్లుకు రూ.47,097, పాగిడాల ప్రభాకర్‌కు రూ.30,786, షేక్ సోగ్రా బికి రూ.59,520, షేక్ రిజ్వానాకు రూ.20,560, పి. సుమతికి రూ.25,000, షేక్ షాబాజ్‌కు రూ.26,218, మొహమ్మద్ యూసుఫ్‌కు రూ.15,413, సామె ప్రసాద్‌కు రూ.62,298, కొల్ల కృష్ణకు రూ.40,600, షేక్ మహమ్మద్ ఫౌజాద్‌కు రూ.63,572, చాకలి నారాయణకు రూ.51,778, కేతపల్లె అశోక్ కుమార్‌కు రూ.4,00,000, నాగరకట్ట ఖలీల్ బాషాకు రూ.2,32,758, పుసులూరి రాజేష్‌కు రూ.10,00,000 ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కింద ఆర్థిక సహాయం, సూర్యవంశం లియోరా జ్యోసెలిన్ కు సంబంధించి రూ.3,57,155, ప్రకాష్ రావు కు రూ.1,25,000 ల చెక్కులు అందజేశారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైద్య చికిత్సలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ జేసీ సూరాజ్ సంజయ్



**డోన్ (నంది పత్రిక ) సెప్టెంబర్ 16:-**నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం డోన్ తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, రెవెన్యూ సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది జేసీకి కార్యాలయ కార్యకలాపాలపై వివరాలు అందించారు.

## ఓజోన్ పొర పరిరక్షణ అందరి బాధ్యత

### వెలుగోడు జెడ్పీ పాఠశాలలో 'ఓజోన్ దినోత్సవం'



**వెలుగోడు సెప్టెంబర్ 16(నంది పత్రిక):**పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఓజోన్ పొర పరిరక్షణకు కృషి చేయాలని సైన్స్ ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం మరియు డ్రాయింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థులు ఓజోన్ పొర ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ, మరియు భూతాపం (గ్లోబల్ వార్మింగ్) నివారణ అనే అంశాలపై అత్యంత ఉత్సాహంగా చిత్రాలు గీసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. భూమిపై ఉన్న సమస్త జీవరాశికి సూర్యుని నుండి వచ్చే ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాల నుండి రక్షణ కల్పించడంలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్పృహ పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న విజేతలను, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మాలి ఖాన్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని షైనాస్ బేగం ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశ్రీ, రామాదేవి, శేషశైన శర్మ, మెహబూబ్ భాష, జగదీశ్వరి దేవి, పైజుల్ల సైన్స్ ఉపాధ్యాయులు జి. వెంకటసుబ్బయ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ సమావేశం..... తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

**జూపాడుబంగ్లా సెప్టెంబర్: 16 :(నంది పత్రిక)** మండలంలో జరగబోయే గణేష్ నిమజ్జనం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు విషయమై గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు చంద్రశేఖర్ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు అందరూ కూడా అధికారులు మరియు పోలీస్ వారి సూచనలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు మరియు ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి ఇబ్బందులు సంభవించకుండా గణేష్ నిమజ్జనం శాంతి యుతంగా జరిగే విధంగా ప్రతిఒక్కరుసహకరించాలని తెలియజేయడమైనది. పిల్లలు వృద్ధులు మహిళలు నిమజ్జనం జరిగే ప్రాంతానికి అతి సమీపంగా రాకుండా చేసుకోవాలని, నిమజ్జనానికి గణేష్ విగ్రహాలను తీసుకువెళుతున్న వాహన దారులు కమిటీ సభ్యులు సభ్యులు మద్యం సేవించి నిమజ్జనం ర్యాలీ లో పాల్గొనకూడదని భారీ విగ్రహాలు వచ్చేటప్పుడు కరెంటు తీగలు, స్తంభాల వల్ల ఏటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో క్వాటర్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జె .రాఘవేంద్ర, బొడ్రాయి వీధి గణేష్ యూత్ కమిటీ సభ్యులు యుగంధర్, సిద్దేశ్వరం పేట గణేష్ యూత్ సభ్యులు మంజునాథ్, సంత మార్కెట్ శివ గణేష్ యూత్ సభ్యులు కాటమరాజు లు మిగత కమిటీ సభ్యులు డిప్యూటీ తహశీల్దార్లు పి.సత్యదీప్ జీ.నాగన్న, మండల సర్వేయర్ అతీఫ్, ఇంచార్జ్ ఆర్ ఐ మౌల భాష, వీఆర్ఓ లు సాయిబాబా, ఈశ్వరయ్య , రెహ్మాన్ హాజరయ్యారు.

## గణపతి పప్పా మోరియా నినాదాలతో గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ గణనాథుని నిమజ్జనం వేడుకలు

### భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి గణనాథుని తరలించిన భక్తులు

### నిమజ్జన వేడుకల సందర్భంగా పూజలు నిర్వహించిన దస్తగిరి రెడ్డి మౌలాలి రెడ్డి షేక్షావలి రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 16 ( నంది పత్రిక )** జై బోలో గణేష్ మహరాజ్ కి.. గణపతి పప్పా మోరియా అంటూ గణనాథుని నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఎన్జీవో కాలనీ శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పూజలు అందుకున్న వినాయకుడు నిమజ్జనానికి తరలి వెళ్లాడు. నిమజ్జనంకి ముందుగా గణనాథునికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, డైరెక్టర్లు మౌలాలి రెడ్డి షేక్షావలి రెడ్డి దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. నిమజ్జనానికి తరలి వెళ్లే కేనాథునికి గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు అడుగడుగున గణనాథునికి నినాదాలు పలుకుతూ నిమజ్జన వేడుకలను నిర్వహించారు. గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి బయలుదేరిన గణనాథుడి శోభాయాత్ర గంటల తరబడి సాగింది. వినాయకుని నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు కేరింతల కొడుతూ ముందుకు సాగారు. అనంతరం వినాయకున్ని నంద్యాల పట్టణ శివారులోని కేసు కెనాల్ లో నిమజ్జన వేడుకలను ముగించారు.

## పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తెగిన గేటుకు మరమ్మతు పనులు పూర్తి.... పరిశీలించిన ఎమ్మెల్యే... గిత్త.

### రూ.3 లక్షలతో మరమ్మత్తు పనులు పూర్తి.... గిత్త.

### జలవనుల శాఖ మంత్రికి, నీటిపారుదల అధికారులను అభినందించిన ఎమ్మెల్యే జయసూర్య.





**జూపాడుబంగ్లా,సెప్టెంబర్,16: (నంది పత్రిక ) :** రాయలసీమకు జీవనాడి అయిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 9వ గేటు రోప్ తెగి నీటిలో పడిన సంఘటన జరిగి వారం రోజులు గడవకముందే స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని వెనువెంటనే జిల్లా నీటిపారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేసి జరిగిన సంఘటనపై విచారించడం తెలిసిందే . పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 9వ గేట్ తెగి నీటిలోపడిన సంఘటనపై ర్రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన జల వనరుల శాఖ మంత్రి గేటు రోప్ మరమ్మతులకు 3 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు వారం రోజులు తిరగ ముందే గేట్ తెగిపడిన రోప్ వే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి కావడంతో బుధవారం స్థానిక నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా పరిపాలన కొనసాగించిన వైసీపీ ప్రభుత్వంలో హెడ్ రెగ్యులేటర్ కు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. దీనిపైన స్పందించిన జిల్లా నీటిపారుదల శాఖ అధికారులను అభినందించారు. ఎమ్మెల్యే జయ సూర్య వెంట మండల అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ,డిప్యూటీ తాసిల్దారులు సత్యదీప్, నాగన్న ,మండల టిడిపి కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, గిరీశ్వర్ రెడ్డి,రమణారెడ్డి, తర్తుర్ దేవస్థానం బోర్డు చైర్మన్ మందడి నారాయణరెడ్డి, తూడిచెర్ల రాముడు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనను మరింతగా ప్రోత్సహించేలా పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.



**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 16 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బుధవారం కలెక్టరేట్ లోని ఇన్వెస్ట్ కడప బ్లాక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లాక్‌లో అందు బాటులో ఉన్న సౌకర్యాలు, పెట్టుబడి దారులకు అందిస్తున్న సేవలు, వివిధ పారిశ్రామిక ప్రతిపాదనల పురోగతిని ఆయన పరిశీలించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ అనుమతులు, శాఖల సమన్వయంతో అందుతున్న సేవలపై కలెక్టర్ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పెట్టుబడిదారులను మరింతగా ప్రోత్సహించేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఇన్వెస్ట్ కడప ద్వారా జిల్లాకు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపడుతున్న చర్యలను మరింత విస్తృతం చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమగ్ర సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ ఇర్విన్, ఇన్వెస్ట్ కడప సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ గురుకుల ఎంజేపీ గురుకులంలో గణనాథుడికి పూజలు

### విగ్రహధాతను సన్మానించిన ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి



**పఠాన్ చెరు, సెప్టెంబర్ 16** పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్ల గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి, అధ్యాపకులు ఉపాధ్యాయులు, ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్రవంతి, విగ్రహదాత అయిన ఇంద్రేశం మున్సిపాలిటీ, చిన్న కంజర్ల 1వ వార్డు కౌన్సిలర్, మల్లేపల్లి శ్రీనివాస్ ను అధ్యాపకులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ప్రిన్సిపల్ స్రవంతి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీస్సులు విద్యార్థుల పైన ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖ లక్ష్మి, అనిల్ కుమార్, డిప్యూటీ వార్డెన్, రాజస్వామి, ఉపాధ్యాయులకు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల నిరుద్యోగుల పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కరించే లాగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు వినాయక



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 16 . (నంది పత్రిక ):**రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యలు నిరుద్యోగ సమస్యలు పోలీస్ కానిస్టేబుల్ సమస్యలు పరిష్కరించాలని బుధవారం సిపిఎం పార్టీ ఆఫీస్ ఏరియాలో ఉన్న డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో వినాయకునికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దుర్గ సాయి, నాయకులు రూపేష్, చరణ్, తేజ, చరణ్ తేజ రెడ్డి, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులపై నిర్బంధనలు ఆపాలి,ఇప్పుడు ఇచ్చిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ రద్దు చేస్తూ పోస్ట్ లు పెంచుతూ నోటిఫికేషన్ విడుదల విడుదల చేయాలి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చారని రోజు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఈ ప్రభుత్వం గాలికి వదిలేసిందని నారా లోకేష్ పాదయాత్ర యువగలం లో మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని అదేవిధంగా మా ప్రభుత్వం అధికారులనుకొస్తే అక్రమ అరెస్టులు ఉండవు మీరు ప్రశ్నిస్తే దానికి సమాధానం ఇస్తాము అని ఆనాడు యువతకు ఆయన హామీ ఇచ్చాడు. అదే విధంగానే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా మేము అధికారంలోకి వస్తే యువతకు ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చిన ఆయన ఇప్పుడు ఎక్కడికి వెళ్లారు నిరుద్యోగులు రోడ్లమీదకి వచ్చి మా సమస్యలు పరిష్కరించమని అడిగితే ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీస్తున్నారని అదే విధంగానే పోలీస్ శాఖలో 11639 పోస్టులు ఖాళీ ఉన్నాయి. వాటిని విడుదల చేయండి అని నిరుద్యోగులు రోడ్లపైకొస్తే నిరసనలు చేస్తుంటే వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు నిబంధనలు చేస్తున్నారు. అనేక ఆంక్షలు విధిస్తున్నారు కోచింగ్ సెంటర్లలో నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాల నుంచి తిని తినక రూమ్లలో ఉంటున్నారు తక్కువ పోస్టులు విడుదల చేశారని రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఇది కోచింగ్ సెంటర్ల వాళ్ళు చేపిస్తున్నారని అదే విధంగానే మరో పార్టీ చేపిస్తుందని చేపిస్తుందని వారిపై ఆరోపణ చేయడం సరైనది కాదు.ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోచింగ్ సెంటర్లపై ఈ విధంగా మాట్లాడడం సరైనది కాదని అదే విధంగానే హోమ్ మినిస్టర్ అనిత గారు కూడా ఈ సమస్య పైన పోస్టులు పెంచుతున్నామని చెప్పడం లేదు కానీ వారిని బెదిరించే విధంగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వానికి చెప్పేదేమిటంటే గత ప్రభుత్వం కూడా నిరుద్యోగులను ఏమాత్రం పట్టించుకోలేదు అందుకే ఆ ప్రభుత్వానికి సరైన సమాధానం చెప్పారు. ఈ ప్రభుత్వం కూడా ఇదే తీరుతో నిరుద్యోగులను నిరుద్యోగులకు మద్దతుగా నిలిచే సంఘాలను ఇబ్బందులు గురి చేస్తే రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి కూడా బాయ్ బాయ్ చెప్పాల్సిందే వస్తుందని అలాగే ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్లు జిల్లాకు సివిల్ కానిస్టేబుల్ 23 ఏఆర్ కానిస్టేబుల్ 11 నంద్యాల జిల్లాకు ఇవ్వడం జరిగింది జిల్లాలో దాదాపు 50 నుంచి 70 వేల మంది నిరుద్యోగులు ఉన్నారు. అదేవిధంగా అని రిజర్వేషన్ కోట కింద చూసుకుంటే క్యాస్ట్ కు రెండు నుంచి మూడు పోస్టులు మాత్రమే వచ్చే పరిస్థితి ఉంది. కనుక ఇప్పటికైనా ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి పోస్టులు పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నామని లేని పక్షాన చలో విజయవాడకు కూడా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనిపైన ప్రభుత్వం స్పందించాలని కోరుతూ ఈ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు వినాయక అంటూ ఈరోజు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్ చేయాలి: ఎన్ఎండీ ఫిరోజ్

### సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు టీడీపీ మరియు కూటమి పరం కావాలి

### నంద్యాల టీడీపీ కార్యాలయంలో నంద్యాల మండల క్లస్టర్, బూత్, యూనిట్ స్థాయి సమీక్ష

### పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 16 ( నంది పత్రిక )** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయాలని, గ్రామీణ స్థాయిలో అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా శ్రమించాలని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పిలుపునిచ్చారు.నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నంద్యాల మండలానికి చెందిన క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై మండల పరిధిలోని పంచాయతీలు, గ్రామాల వారీగా పార్టీ బలోపేతంపై సమీక్ష జరిపి, క్షేత్రస్థాయి శ్రేణులకు పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు మెంబర్లు సహా అన్ని స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ మరియు కూటమి బలపరిచిన అభ్యర్థులే గెలుపొందేలా బూత్ స్థాయి నుంచే వ్యూహాత్మకంగా పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ వివరించాలని సూచించారు. నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి సమన్వయమే పార్టీ విజయానికి పునాది అని తెలిపారు . కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేసి గ్రామస్థాయిలో టీడీపీ మరియు కూటమి కి ఏకపక్ష మెజారిటీ సాధించి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల పరిధిలోని క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, యూనిట్ బాధ్యులు, మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బండి ఆత్మకూరు మండలంలో చెరువుల తూములు మూసివేత



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 16 :** బండి ఆత్మకూరు మండలంలోని 12 చెరువులకు సంబంధించిన తూములను( డిస్ట్రిబ్యూటరీలు ) మూసివేయాలని మైనర్ ఇరిగేషన్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తూములను భవిష్యత్తులో ఎవరైనా తెరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామాలలో బుధవారం దండోర వేయించారు. ఎల్నినో ప్రభావముగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఈనెల 6 న వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి 1000 క్యూసెక్కుల నీటిని తెలుగు గంగ ప్రధాన కాలువకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ విడుదల చేయించారు. విడుదల చేసిన నీటిని మండలంలోని చెరువులన్నింటిని నింపుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సాగునీటికి మాత్రమే నీటిని విడుదల చేస్తున్న కారణంగా భవిష్యత్తులో ఎవరూ కూడా చెరువులకు సంబంధించిన తూములను విడుదల చేయరాదని గ్రామాలలో మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దండోరా వేయించారు.

# మాతా శిశువుకు పౌష్టికాహారం ఎంతో అవసరం... సిడిపిఓ తేజస్విని



**చాగలమర్రి సెప్టెంబర్ 16 నంది పత్రిక** మాతా శిశువుకు పౌష్టికాహారంతో పాటు పోషక విలువలు ఉన్న ఆకుకూరలు అవసరమని ఐసిడిఎస్ ఆళ్లగడ్డ సిడిపిఓ తేజస్విని అన్నారు. తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవం సందర్భంగా బుధవారం 17వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ చంద్రకళ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ బాలింత లబ్ధిదారులు చేసిన వంటకాలను అంగన్వాడి సెంటర్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిడిపిఓ తేజస్విని, సూపర్వైజర్ సుశీల హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ఆకుకూరలు కాయగూరలు చిరుధాన్యాలతో చేసిన వంటకాలలో ఉన్న పోషక విలువలను వివరించారు. బాలామృతం పిండితో చేసిన రవ్వ లడ్డులు, వివిధ ఆకుకూరలు, పండ్లు, పిండి వంటలు, పలువురిని ఆకర్షించాయి. పోషక విలువలు కలిగిన వంటకాలు గర్భిణీ స్త్రీలకు, శిశువుకు శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పాటు నిస్తాయన్నారు. ఈ సందర్భంగా రుచికరంగా తయారు చేసి ప్రదర్శించిన లబ్ధిదారులకు బహుమతులను అందజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రం ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణను గురించి తెలియజేస్తూ ఇంటింటా చెట్టు నాటుకోవాలని తెలియజేశారు. మొక్కను నాటి పుట్టినరోజు జరుపుకుంటున్న శుభ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆమె సూచించారు. ఈ విధంగా పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ మునగడకు పరోక్షంగా ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వహీదా, హసీనా, ఇందుమతి, రహమత్, బాబు చాన్, మై మూన్, కాకి సుజాత, ఆరోగ్య కార్యకర్తలు ఆదిలక్ష్మి ఆశా వర్కర్ శివలక్ష్మి, సునీత గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష సెలవిక

## -ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు




**కొత్తపల్లి - నంది పత్రిక** ఈనెల 14 వ తేదిన వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో గణేష సెలవిక అని భక్తులు గణేషుని విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జనం కోసం తరలించారు. ఉదయం నుంచే భక్తితో అన్న ప్రసాదాలు వండి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్నం నుంచి గ్రామాలలోని పురవీధుల వెంటే ఊరేగింపుగా నిమజ్జన వేడుకలు జరిగాయి. మండలంలో మొత్తం 53 విగ్రహాలను ఏర్పాటు చేయగా బుధవారం రోజున 48 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. కాగా దుద్యాలలో 1, ఎదురుపాడు గ్రామంలో 4 విగ్రహాలకు అనవాయితీగా 5 రోజులలో నిమజ్జనం జరుగుతాయి. నిమజ్జన వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ జయశేఖర్ తన సిబ్బందితో కలసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నాగలగుంట్లలో వినాయకుడి ప్రత్యేక పూజలు.. పాల్గొన్న పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 16 (నంది పత్రిక)** :వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని నాగలగుంట్ల గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని యువత, బెంగళూరు, హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువకులు, గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు నాగార్జున రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని విఘ్నేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం వినాయక చవితి వేడుకలను గ్రామంలోని యువత అందరూ కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేసినందుకు వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అవధూత కాశినాయన ఆలయంలో లడ్డూ వేలం.. రూ.1.17 లక్షలకు దక్కించుకున్న హరికృష్ణ రెడ్డి



**కాశినాయన, సెప్టెంబర్ 16 ( నంది పత్రిక):** కడప జిల్లా కాశినాయన మండలం కొట్టాలపల్లె గ్రామంలో నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ వేలం పాటలో పెద్ద లడ్డూ, చిన్న లడ్డూను కోడూరు వెంకట సుబ్బారెడ్డి కుమారుడు కోడూరు హరికృష్ణ రెడ్డి రూ. 1,17,000 (లక్ష పదిహేడు వేల రూపాయలు)కు దక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా, లడ్డూలను దక్కించుకునేందుకు పోటీ నెలకొంది. చివరికి కోడూరు హరికృష్ణ రెడ్డి అత్యధికంగా రూ. 1.17 లక్షలు పాట పాడి పెద్ద లడ్డూ, చిన్న లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు హరికృష్ణ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది.

# వినాయకుని లడ్డు ను దక్కించుకున్న సిద్ధం రాజేశ్వర్ రెడ్డి



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 16** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో వినాయకుని లడ్డుకు సంబంధించి బుధవారం వేలం నిర్వహించారు. గ్రామంలోని బిల్డింగ్ ఏరియాలో మహిళలు యువకులు కలిసి వినాయకుని విగ్రహాన్ని నెలకొల్పారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఐదు కేజీల లడ్డుకు వేలం నిర్వహించారు. సిద్ధం రాజేశ్వర్ రెడ్డి అనే యువకుడు 5 కేజీల లడ్డును పదివేల రెండు వందల రూపాయలకు వేలంపాడి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం మహిళలు యువకులు ఎంతో ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు మండలంలో ఘనంగా నిమజ్జనం



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 16 :** బండి ఆత్మకూరు మండలంలో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బండి ఆత్మకూరు మండలంలో మూడు రోజుల క్రితం 100కు పైగా విగ్రహాలను నెలకొల్పారు. గ్రామాలలో కొలువున్న గణనాధులకు చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు ప్రజలు పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు గంధపు పొడులు చల్లుకొని కేరింతలు వేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా పలు గ్రామాలలో చెక్కభజనలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా బండి ఆత్మకూరు లోని శివాలయంలో బుధవారం మధ్యాహ్నం గ్రామ ప్రజలందరికీ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా సమాచాత్మకమైన గ్రామాలైన ఈర్నపాడు, కడమల కాల్వ, లింగాపురం,భోజనం తదితర గ్రామాలలో ఎస్ఐ జగన్మోహన్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరగటంతో పోలీసులు ఊపిరిపించుకున్నారు.



# 13 రోజులు దసరా సెలవులు

తెలంగాణలో దసరా సెలవులపై విద్యాశాఖ బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (ఎస్ఏ-1) పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవుల తేదీలను కూడా తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించనుండగా.. ఆ తర్వాత అక్టోబర్ 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉండనున్నాయి. అంటే ఈసారి దసరా పండగకు వరుసగా 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు రానున్నాయి.తెలంగాణలోని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా తరగతుల వారీగా వేర్వేరు సమయాలను విద్యాశాఖ కేటాయించింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. 6, 8వ తరగతుల విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. 7వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుంది. 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

# హజ్ యాత్రికులకు వైద్య పరీక్షల గడువు పెంపు

## ఈ నెల 30 వరకు పొడిగింపు

## మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి




**అమరావతి,సెప్టెంబరు16. నంది పత్రిక:** హజ్-2027 యాత్రకు ఎంపికైన యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించేందుకు గడువును ఈ నెలాఖరు 30వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్ నం.13, తేదీ 15.09.2026 ప్రకారం, హజ్ యాత్రకు తాత్కాలికంగా ఎంపికైన యాత్రికులు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ అల్లోపతిక్ వైద్యాధికారి ద్వారా నిర్దేశిత వైద్య పరీక్షలు చేయించుకుని, ప్రాథమిక వైద్య పరీక్ష, శారీరక దృఢత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్ పొందాలని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వైద్య పరీక్షలను పూర్తి చేయని యాత్రికులు పొడిగించిన గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. ఎన్ఆర్ఐ యాత్రికులు తమ ప్రస్తుత నివాస దేశంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించు కోవచ్చని పేర్కొన్నారు. వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం ప్రాథమిక వైద్య పరీక్ష, శారీరక దృఢత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్ తోపాటు ఆన్లైన్లో చెల్లింపు మొత్తానికి సంబంధించిన రసీదును అక్టోబర్ 1వ తేదీలోపు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.ఇవే రసీదులను,ధ్రువపత్రాలను రాష్ట్ర హజ్ కమిటీలకు సమర్పించడం తప్పనిసరి అని మంత్రి వెల్లడించారు. యాత్రికులు తమ ఒరిజినల్ ప్రాథమిక వైద్య పరీక్ష, శారీరక దృఢత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్, సంబంధిత వైద్య పరీక్షల నివేదికలను భద్రంగా ఉంచుకోవాలని మంత్రి తెలిపారు.హజ్ యాత్రకు ముందు జరిగే స్టేజ్-2 వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ సమయంలో వాటిని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. హజ్-2027 యాత్రికులకు అవసరమైన వైద్య పరీక్షలు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా హజ్ సొసైటీ & రాష్ట్ర హజ్ కమిటీలు సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం వేడుకలు.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 16 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు గ్రామాలలో బుధవారం వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని పురవీధుల్లో గణేష్ శోభాయాత్రలు మంగళ వాయిద్యాలు డబ్బులు ఊరేగింపు కోలాటాలు మధ్య కనుల పండువగా సాగాయి. తొలుత అమ్మవారిశాలలో ప్రతిష్ఠించిన గణనాథుడిని మొదటగా నిమజ్జనం చేయగా, అనంతరం ఒక్కొక్కటిగా విగ్రహాలు చెరువులు, కాలువల వద్ద గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. ఈ శోభాయాత్రల సందర్భంగా ఆయా మండపాలు, ప్రధాన కూడళ్ల వద్ద భక్తుల కోసం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఐ జయప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కూడా వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.



# పారదర్శక ఎన్నికల నిర్వహణకు అధికారుల చర్యలు.

## 46 పోలింగ్ కేంద్రాలు.. 42,759 మంది ఓటర్లు

## ఇంచార్జి ఎంపీడీవో గంధం మురారి

**వెలుగోడు, సెప్టెంబర్ 16 (నంది పత్రిక)**:వెలుగోడు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటును పారదర్శకంగా చేపడుతున్నామని ఇంచార్జి ఎంపీడీవో గంధం మురారి తెలిపారు. పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన సూచనలు, అభ్యంతర నిబంధనలను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు.వెలుగోడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్వపార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధం చేసిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను సెప్టెంబర్ 15న అధికారికంగా ప్రచురించినట్లు గంధం మురారి తెలిపారు.ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీల నాయకుల నుంచి క్లయిములు, అభ్యంతరాలు, సూచనలను స్వీకరించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ పారదర్శకత, నిష్పక్షపాత విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ప్రస్తుతం వెలుగోడు మండలంలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 4259 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పోలింగ్ కేంద్రాలపై వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది జాబితాను ఖరారు చేశారు. సమావేశంలో తహసీల్దారు మంజులారెడ్డి, టీడీపీ నాయకులు ఖలీల్ ఖాన్, సుధాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ఇలియాస్ ఖాన్, జైపాల్, రామ్మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకులు షాలుబాషా, కాంగ్రెస్ నాయకులు అక్బర్ సా, మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, సీపీఎం నాయకులు మహమ్మద్ రఫీ, రమేష్, బోయపరమేష్, గోకరవ, పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు ఎస్టేట్‌లో ముగిసిన 'న్యూ మద్దయ్య హోటల్' గణేశ నవరాత్రోత్సవాలు



## తొమ్మిదో ఏడాది ఘనంగా గణనాథుడి పూజలు.. కన్నులపండువగా నిమజ్జనం ఆవుల రవికుమార్‌రాణి దంపతుల ఆధ్వర్యంలో మూడు రోజులు 'నిత్య అన్నదానం' అన్నదాన సేవలు సమాజానికి ఆదర్శం: శేఖర్ ఆచారి పెద్దల ఆశీస్సులతోనే ఏటా మహోత్సవం: ఆవుల ఆచారి

నంది పత్రిక కర్నూలు ప్రతినిధి భక్తిశ్రద్ధలు, సేవాభావం ఉట్టిపడేలా కల్లూరు ఎస్టేట్ పరిధిలోని 'న్యూ మద్దయ్య హోటల్' ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుడి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. హోటల్ నిర్వాహకులు ఆవుల రవికుమార్, ఆయన సతీమణి ఆవుల రాణి దంపతుల సారథ్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు మూడు రోజుల పాటు భక్తులకు, స్థానికులకు నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టారు. అనంతరం శోభాయాత్రగా తరలివెళ్లి బొజ్జ గణపయ్యను ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నాయకులు శేఖర్ ఆచారి మాట్లాడుతూన్యూ మద్దయ్య హోటల్ గణనాథుడి ఉత్సవాలు కల్లూరు ఎస్టేట్‌కు ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయని కొనియాడారు. రవికుమార్, రాణి దంపతులు తొమ్మిదేళ్లుగా భక్తిశ్రద్ధలతో వినాయకుడిని కొలవడమే కాకుండా, 'అతిథి దేవోభవ' అనే నానుడికి నిదర్శనంగా వేలాది మందికి కడుపునిండా అన్నం పెట్టడం మహోన్నతమైన కార్యమని ప్రశంసించారు. నిర్వాహకుల సేవాతత్పరత అందరికీ ఆదర్శనీయమని, గణనాథుడి కృపతో కాలనీ వాసులంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.మరో ముఖ్య వక్త ఆవుల ఆచారి మాట్లాడుతూతొమ్మిది వసంతాలుగా విఘ్నేశ్వరుని సేవను నిరాటంకంగా కొనసాగించడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. శేఖర్ ఆచారి వంటి పెద్దల అమూల్యమైన సూచనలు, ప్రోత్సాహం తమకు కొండంత బలాన్నిస్తున్నాయని స్పష్టం చేశారు. స్థానికులు, భక్తుల సంపూర్ణ సహకారంతోనే ఈ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించగలుగుతున్నామని, రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ శోభాయాత్రలో ప్రముఖులు ప్రవీణ్ ఆచారి, బాలు ఆచారి, మురళి ఆచారి, మహేష్ ఆచారి, మల్లీ ఆచారి, రవీంద్ర ఆచారి, మహేంద్ర ఆచారి, మద్దయ్య, టాటా ఏసీ డ్రైవర్ మధు, అనిల్ ఆచారితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. 'గణపతి బాప్పా మోరియా' నినాదాల నడుమ బాణాసంచా వెలుగులు, డప్పు వాయిద్యాల మధ్య స్వామివారికి వీడ్కోలు పలికి నిమజ్జనం పూర్తి చేశారు.



## తల్లి ఆస్తి అక్రమంగా ఆన్‌లైన్ చేశారంటూ ఆరోపణ..

### న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు



**పోరుమామిళ్ల, సెప్టెంబర్16 ( నంది పత్రిక ) :**వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం పులివీడు పంచాయతీ పరిధిలోని బొప్పాపురం పొలంలో ఉన్న తల్లి ఆస్తిని తన అన్న చాటకొండు జయన్న ఎలాంటి సరైన రికార్డులు, కుటుంబ సభ్యుల వివరాల అప్‌డేట్ లేకుండానే అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు.బొప్పాపురం పొలం సర్వే నంబర్ 187-1లోని సుమారు 1.79 ఎకరాల భూమికి సంబంధించి ఈ వ్యవహారం జరిగిందని, దీనిపై పలుమార్లు పీజీఆర్ ద్వారా కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించినా తనకు న్యాయం జరగలేదని బాధితుడు వాపోతున్నాడు.ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేశామని, సంబంధిత వ్యక్తి విచారణకు హాజరు కావడం లేదని అధికారులు తెలిపినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

**అధికారుల తప్పిదం ఉంటే ఎవరిని ఆశ్రయించాలి?** భూమి ఆన్‌లైన్ నమోదు విషయంలో అక్రమాలు జరిగి ఉంటే పూర్తి స్థాయిలో విచారణ జరిపి, రికార్డులను పరిశీలించి తప్పులు ఉంటే సరిచేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.అధికారుల స్థాయిలోనే తప్పిదాలు జరిగితే సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అని ప్రశ్నిస్తూ, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

## శివరాంపై కేసు ఎత్తివేయాలని ఎస్పీకి వైఎస్సార్సీపీ నేతల వినతి



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 16**వై.ఎస్.ఆర్. జిల్లా, మైదుకూరు: మైదుకూరులోని జి.వి. సత్రం పాఠశాల మధ్యాహ్న భోజనంలో బల్లి పడిందంటూ సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోను షేర్ చేశారనే కారణంతో వైఎస్సార్సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నేట్లపల్లి శివరాంపై పోలీసులు కేసు నమోదు చేయడంపై వైఎస్సార్సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా పోస్టుపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు జిల్లా ఎస్పీని కలిసి శివరాంపై నమోదైన కేసులను ఎత్తివేయాలని కోరారు. అదే వీడియోను పలు సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేసినప్పటికీ శివరాంపైనే కక్షపూరితంగా కేసు నమోదు చేశారని నేతలు ఆరోపించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి బైండోవర్ చేయాలని టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మాజీ మేయర్ పాక సురేష్, వైఎస్సార్సీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలీస్ సునీల్ కుమార్, వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం ఆదిమూలం శివయ్య యాదవ్, వైఎస్సార్సీపీ మైదుకూరు మండల ప్రధాన కార్యదర్శి నేట్లపల్లి రామాంజనేయులు యాదవ్ తదితరులు ఉన్నారు.

## రెండు రోజుల గడువు సరిపోదు పెన్షన్ దరఖాస్తులకు 15 రోజులు ఇవ్వాలి!

### అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలి.. నిబంధనలను సడలించాలి

### సయ్యద్ గౌస్ పీర్, కడప నగర కాంగ్రెస్ అధ్యక్షులు



**కడప:** కడప నగర కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి, కొత్త పెన్షన్లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సయ్యద్ గౌస్ పీర్ కోరారు.

**ప్రధాన డిమాండ్లు:**

పెన్షన్ దరఖాస్తుల గడువును కనీసం 15 రోజులు పొడిగించాలి.

దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్ కోసం 365 రోజుల ఆన్‌లైన్ అవకాశం కల్పించాలి.

ఒంటరి మహిళలకు 35 ఏళ్ల నుంచే పెన్షన్ ఇవ్వాలి.

వితంతువులకు కుటుంబ విభజనతో సంబంధం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలి.

30,000 పెన్షన్ల కోటాను పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలి.

ఈ సందర్భంగా గౌస్ పీర్ మాట్లాడుతూ, వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి పెన్షన్లు అందించిన విధానాన్ని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి, కడప నగరంలో కాంగ్రెస్ మేయర్‌తో పాటు మెజారిటీ డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు."ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చే పాలనతోనే రాజన్న రాజ్యం స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లగలం" అని గౌస్ పీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సౌదాగర్ సాదిక్, అంజన్ కుమార్, డివిజన్ ఇంచార్జిలు షేక్ అన్వర్, మహబూబ్ బాషా, సయ్యద్ అన్వర్, గఫార్, మురాద్ భాష, హమీద ఖానమ్, షేక్ సాదిక్, సుబ్రహ్మణ్యం, ఆరిఫ్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఎందుకు?

### ప్రైవేట్ చెల్లింపు సంస్థలకు ప్రయోజనం కల్పించే విధానాలను పునరాలోచించాలి

### "ప్రైవేట్ చెల్లింపు సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధానాలపై పారదర్శకత అవసరం"

### డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ




**కర్నూలు సిటీ నందిపత్రిక** దేశంలో కోట్లాది మంది ప్రజలు, చిన్న వ్యాపారులు నిత్య చెల్లింపులకు ఆధారపడుతున్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై కొత్త వ్యాపారి రాయితీ రుసుము (ఎండీఆర్) విధించే నిర్ణయాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ ₹2,000కు మించిన అర్హత కలిగిన వ్యాపారి యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధించడం ద్వారా, ఇప్పటివరకు ఉచిత డిజిటల్ చెల్లింపులుగా ప్రజల్లో స్థిరపడిన యూపీఐ వ్యవస్థలో కొత్త ఆర్థిక భారం ఏర్పడే అవకాశం ఉందన్నారు.యూపీఐ వ్యవస్థలో అధిక వినియోగం కలిగిన ప్రైవేట్ చెల్లింపు వేదికలకు ఈ రుసుముల ద్వారా కొత్త ఆదాయ మార్గం ఏర్పడే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషణలు పేర్కొంటున్న నేపథ్యంలో, భారత ప్రజలు విస్తృతంగా ఉపయోగిస్తున్న డిజిటల్ చెల్లింపు మౌలిక వ్యవస్థ ద్వారా ఏర్పడే ఆర్థిక ప్రయోజనాలు ఎవరికి, ఎంత మేరకు చేరుతున్నాయో కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వెల్లడించాలి అని ఆయన కోరారు. ఇప్పటికే ద్రవ్యోల్బణం, ఉపాధి అవకాశాల కొరత వంటి ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న ప్రజలపై డిజిటల్ చెల్లింపుల ఖర్చును పరోక్షంగా వ్యాపారులు లేదా వినియోగదారులపై మోపే విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రశ్నిస్తోందన్నారు. యూపీఐ భారతదేశం నిర్మించిన ప్రజా డిజిటల్ మౌలిక వసతి. దాని విధానాలు ప్రజల సౌకర్యం, చిన్న వ్యాపారుల ప్రయోజనం, పారదర్శకత, సమాన పోటీని కాపాడే విధంగా ఉండాలి. ఎండీఆర్ ద్వారా వచ్చే ఆదాయం, దాని పంపిణీ విధానం, చిన్న వ్యాపారులు మరియు వినియోగదారులపై పడే ప్రభావంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజల ముందుంచి సమాధానం చెప్పాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం




**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 16** వై.ఎస్.ఆర్. కడప జిల్లా, చాపాడు: చాపాడు మండలంలోని నక్కలదిన్నె పీహెచ్‌సీ పరిధిలో పెద్ద గురువలూరు సచివాలయం సమీపంలోని కుందూ నది ఒడ్డున బుధవారం వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నక్కలదిన్నె వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమానికి హాజరైన భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య, సూపర్‌వైజర్లు టి. ప్రసాద్, ఎం.ఎల్.హెచ్.పి నీలావతి, ఏఎన్ఎం కీర్తి దాయిని, ఆశా కార్యకర్తలు పెద్ద ఓబులమ్మ, గౌరీదేవి, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలతో మూడు తరాల అనుబంధం..

### రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టమ్ బహూకరణ.


**వెలుగోడు, సెప్టెంబర్ 16 (నంది పత్రిక):**వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు అందిస్తున్న సేవలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్)గా పనిచేస్తున్నారు . శేష శయన శర్మ బుధవారం పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ. 20 వేలకుపైగా విలువైన ఆధునిక సౌండ్ సిస్టమ్‌ను బహూకరించారు.పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులతో కలిసి ఆయన సౌండ్ సిస్టమ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మాలి ఖాన్ కు. అందించారు.పాఠశాలలో ప్రార్థనా సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విద్యా కార్యక్రమాల నిర్వహణకు ఈ సౌండ్ సిస్టమ్ ఉపయోగపడుతుంది.మూడు తరాల అనుబంధం ఈ సందర్భంగా శేష శయన శర్మ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తమ కుటుంబానికి వెలుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలతో మూడు తారలుగా విడదీయరాని అనుబంధం. తన తండ్రి, తాను, తన కుమారులు ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా తాను ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించడం తమ కుటుంబానికి లభించిన అరుదైన అదృష్టమని పేర్కొన్నారు."నాకు ఎంతో జ్ఞానాన్ని, జీవితానికి పునాదిని అందించిన ఈ పాఠశాలను ఎప్పటికీ మరువలేను. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల అవసరాల కోసం నావంతుగా ఈ చిన్న కానుకను అందించడం ఆనందంగా ఉంది" అని శేష శయన శర్మ అన్నారు.పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం: హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు పి. మాలి ఖాన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సంఘం, దాతలు అందించడం అభినందనీయమన్నారు. స్వర్ణోత్సవ వేడుకల సమయంలో శేష శయన శర్మ అందించిన సౌండ్ సిస్టమ్ విద్యార్థులకు, పాఠశాల కార్యక్రమాలకు ఎంతో ఉపయోగమన్నారు.పాఠశాల పట్ల ప్రేమాభిమానాలతో గౌరవిస్తున్న శేష శయన శర్మ, ఆయన ధర్మపత్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారు.



## వినాయక వీడ్కోలు

### కన్నుల పండుగ గణేష్ శోబయాత్ర

### ఆనందాలు కేరింతలతో వీడ్కోలు



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ :16 :(నంది పత్రిక)** గణేష్ నవరాత్రుల్లో వైభవముగా ముగిశాయి. భాస్కరపురం గ్రామంలో మూడు రోజులు పాటు పాటు భక్తి శ్రద్ధలతో స్వామివారిని కొలిసిన భక్తులు బుధవారం వీడ్కోలు పలికారు. ఆనందాలు కేరింతలు మధ్య వృత్యాలు చేస్తూ టపాసులు కాలుస్తూ కుంకుమలు చల్లుకుంటూ ఉత్సాహ పూరిత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో మహిళలు సాంప్రదాయ కోలాటాలు, పురుషులు అడుగుల భజన చేస్తూ గ్రామ వాసులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత కార్యక్రమంలో కుటుంబ సమేతముగా ప్రజలు పాల్గొని వినాయక ఉత్సవాలను విజయవంతముగా కొనసాగిస్తున్నారు.

## లింగాపురంలో లడ్డు వేలం

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 16 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా లడ్డుకు వేలం నిర్వహించారు. సుమారు 5 కేజీల ఉన్న లడ్డును గ్రామానికి చెందిన భూమా మధుసూదన్ రెడ్డి అనే యువకుడు 11 వేల రూపాయలకు వేలంపాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈర్నపాడు గ్రామంలో నిమజ్జనం సందర్భంగా 10 కేజీల లడ్డుకు వేలం నిర్వహించగా సిద్ధం రాజేశ్వర్ రెడ్డి అనే యువకుడు 10,200 రూపాయలకు వేలం పాడి లడ్డూను తగ్గించుకున్నారు. గణనాధుని చేతిలో ఉన్న లడ్డును దక్కించుకుంటే తమ ఇంట్లో అన్నీ శుభాలే జరుగుతాయి అన్న ఉద్దేశంతో వేలంపాడి యువకులు లడ్డును దక్కించుకున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఎండి పోయిన పంటలను చూస్తూ దిక్కు తోచని స్థితిలో అన్న దాతలు.





**అనావృష్టి తో తల్ల డిల్లి పోతున్న రైతులు.కౌలు రైతులు.**
**కుంటలలో, చెరువులలో చుక్క నీరు లేక దాహార్థి కోసం వెంపర్లాడుతున్న పశు పక్షాదులు**
**బేతంచెర్లను కరువు మండలంగా ప్రకటించాలని రైతులు,ఎపి రైతు సంఘం డిమాండ్.**

**బేతంచెర్ల సెప్టెంబర్ 16 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం నందు ఖరీఫ్ సీజన్ కు సంభందించి జూన్,జులై నెలలలో,49 శాతం కురిసిన వర్షం వల్ల, సుమారు 30 వేల ఎకరాలలో కంది,మొక్కజొన్న,కొర్ర, సజ్జ,ఆముదము,పత్తి ఇతర పంటలను, రైతులు తమ పొలాలలో విత్తనాలు వేయడమైనది.ఆ తర్వాత ఆగస్టు,సెప్టెంబర్ నెలలలో వర్షాలు పడలేదు. అర కొర పడ్డ వానల వల్ల జానెడు,మూరెడు ఎత్తు పెరిగి వేసిన పైర్లు ఎండి పోయాయి.వర్షాలు అతి తక్కువగా పడటం వల్ల,మండలంలో, ఎప్పుడో రాజుల కాలంలో నిర్మించిన, చిన్న, చిన్న చెరువులతో పాటు, కుంటలు అన్నింటిలో చుక్క నీరులేక పశు పక్షాదులకు నీరు లభించక, నీటి కోసం అలమటిస్తున్న దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఎండా కాలం లాగే, విపరీతంగా ఎండలు మండు తున్నాయి. ఎపి.రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో బుధవారం నాడు,జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బ రాయుడు, మండల నాయకులు ఆలకుంట్ల మధు,యస్వంత్,అంజిలు ఆటో జాత 2 వ రోజైన బుధవారం నాడు మండలం లోని బేతంచెర్ల,బుగ్గాని పల్లె,గొరుమానుకొండ తాండ,గొరుమాను కొండ,సీతారామాపురం,శంకరాపురం, బైనపల్లె,ఎంబాయి, మండ్లవాని పల్లె, రుద్రవరం,వీరాయిపల్లె,రేపల్లె, పెండేకల్లు, మర్రికుంట,వెంకటగిరి, ముద్దవరం,కొలుములపల్లె గ్రామాల రైతులను కలవడమైనది.ఏపల్లె పొలాలకు వెళ్లి చూసినా, ఎండి పోయిన పంటలే దర్శన మిస్తున్నాయి. రైతులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు.రైతు సంఘం నాయకులు గ్రామాల రైతులను కలిసి,ప్రభుత్వము వారు,మన మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి అని మాట్లాడుతూ, మన మందరమూ కలిసి,ఈనెల 18 వతేది శుక్రవారం నాడు, బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో పాల్గొనాలని, అధికారులు మండలం లోని రైతులకు న్యాయం చేయాలని, బేతంచెర్ల మండలమును కరువు మండలంగా ప్రకటించే దాక, ఆందోళన చేయాలని, ఎపి.రైతు సంఘం, రైతుల పక్షాన నిలబడుతుందని, మీ వెంటే ఉంటుందని తెలిపారు.బేతంచెర్ల ను కరువు మండలంగా ప్రకటించాని,కర పత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల రైతులు మా కోసం పనిచేస్తున్న రైతు సంఘం ధర్నాలో పాల్గొంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఐ న్యూస్ జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయం

**అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న న్యాయశాఖ మంత్రి**
**తక్షణమే అక్రమ కేసులు ఎత్తివేయాలి, జర్నలిస్టులను విడుదల చేయాలి**
**కర్నూలు జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన సభలో వక్తలు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయం అ ని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఐ న్యూస్ జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు న మోదు చేయించి ఇబ్బందులకు గురిచే యడం హాస్యాస్పదం అని కర్నూలు జర్న లిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సత్తెన్న ఆరోపించారు.ఈ మేరకు బుధవా రం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కర్నూలు కర్నూలు జర్నలిస్టుల జా యింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర సన చేపట్టారు.కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్ రెడ్డి,సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణ రెడ్డి,భారతీ య చైతన్య యువజన (బీసీవై) పార్టీ జి ల్లా నాయకులు కంది వరుణ్ కుమార్ యాదవ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి నగేష్,డివైఎఫ్ ఐ జిల్లా కార్య దర్శి అబ్దుల్లా,ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాసులు,అలిండియా లాయర్స్ యూ నియన్ (ఐలు) నగర అధ్యక్షులు మహ మ్మద్ రఫీ,కార్యదర్శి బి.ఆజాద్,సీనియర్ న్యాయవాది జనార్ధన్ లు తమ సంపూర్ణ మద్దతు తెలియచేసి మాట్లాడారు.జర్నలి స్టులపై అక్రమ కేసులు నమోదు చేసి,వా రి గొంతును అణిచివేసే ప్రయత్నాలను తీ వ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.ప్రజా సమ స్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికే యులపై కేసులు నమోదు చేయడం ప్రజా స్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించే పరిణామమని అన్నారు.ఐ న్యూస్‌కు చెం దిన జర్నలిస్టులపై నమోదు చేసిన కేసు లను వెంటనే ఎత్తివేసి,అరెస్టు చేసిన జర్న లిస్టులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తార ని తెలిపారు.ప్రజా సమస్యలు,ప్రభుత్వ పాలనలోని లోపాలు,అధికారుల వ్యవ హారాలను ప్రశ్నిం చడం మీడియా బాధ్య తలో భాగమని పేర్కొన్నారు.అలాంటి ప్ర శ్నించే గొంతులపై కేసులు పెట్టడం ద్వారా పాత్రికేయులను భయపెట్టే పరిస్థితి ఏర్ప డకూడదన్నారు. న్యాయశాఖ మంత్రి అధి కారాన్ని దుర్వినియోగం చేయడం సరికా దన్నారు.ఈ నేపథ్యంలో మంత్రిని బర్త్ ర ఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.అక్రమ కేసులపై సంబంధిత మంత్రి వివరణ కూ డా ప్రజలకు తెలియజేయాల్సిన అవస రం ఉందన్నారు.జర్నలిస్ట్ లకు రాజ్యాం గం కల్పించిన హక్కులను,స్వేచ్ఛను కా పాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద న్నారు.ప్రజాస్వామ్యంలో మీడియా స్వే చ్ఛను పరిరక్షించేందుకు జర్నలిస్టు సంఘాలు,ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ని లవాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల స మస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరిన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళ నలు చేపడతామని ఈ సందర్భంగా వా రు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎ ఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు,డి.హె చ్.పి.ఎస్.జిల్లా కార్యదర్శి సి.మహేష్,ఏ. ఐ వై.ఎఫ్ నగర కార్యదర్శి ఎం.బీసన్న,సి పిఐ నాయకులు రామాంజనేయులు గౌ డ్,దావీదు,కర్నూలు జిల్లా జర్నలిస్ట్ సం ఘాల నాయకులు,నీలం సత్యనారాయ ణ,నాగరాజు గౌడ్,రామకృష్ణ,మద్దిలేటి, వి.విజయ్ కుమార్,గిలిగిత్త విజయ్ కు మార్,వివిధ ఛానల్స్ కెమెరామెన్ లు,జ ర్నలిస్ట్ లు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# యువత క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలి

**ఇండోర్ స్టేడియం పునః నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ**



**బనగానపల్లె సెప్టెంబర్ 16నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలో గతంలో ఆగిన ఇండోర్ స్టేడియం పునః నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్డు భవనల శాఖ మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి యువత క్రీడల పట్ల ఆసక్తితో రాణించేందుకు స్టేడియం నిర్మాణ పనులు రూ. 2 కోట్ల నిధులతో పునఃప్రారంభించినట్లు తెలిపారు

**ప్రజా అభివృద్ధే లక్ష్యం.. కక్ష సాధింపు రాజకీయాలకు తావులేదు** తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం నుంచి రూ.2 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అధికారులతో మాట్లాడి పనులను తిరిగి ప్రారంభించామని మంత్రి తెలిపారు. నాలుగు నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాలు, అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. లిఫ్ట్ ఇరిగేషన్, ఇండోర్ స్టేడియం, షాదీఖానా వంటి ప్రజోపయోగ నిర్మాణాలను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వచ్చిన తమపై కేసులు పెట్టారని, ఇది గత ప్రభుత్వ హయాంలోని కక్ష సాధింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.బనగానపల్లె నియోజకవర్గంలో ఆర్డీఓ కార్యాలయం, బైపాస్ రోడ్డు, షాదీఖానా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రహదారులు తదితర అభివృద్ధి పనులను చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.ముస్లిం సోదరుల కోసం నిర్మిస్తున్న షాదీఖానాకు ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేయగా, తన వంతుగా రూ.1.48 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇంకా రూ.1015 లక్షల మేర పనులు చేపట్టాల్సి ఉందన్నారు.యువత పెడదోవ పట్టకుండా క్రీడలపై ఆసక్తి పెంచేందుకు క్రీడా వసతులను మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియాలు యువతలో ప్రతిభను వెలికితీసేందుకు, వారికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయన్నారు.ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కక్ష సాధింపు చర్యలకు తావు లేకుండా పనిచేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధిపై మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ముందుగా తమ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గానికి చేసిన పనులపై ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

---

# మెటాను ఇక సాధారణ మధ్యవర్తి కాదు

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పేరెంట్ కంపెనీ మెటాకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా వేదికలపై వినియోగదారులకు ఏ కంటెంట్ లేదా సమాచారం ఎక్కువగా కనిపించాలో/చేరాలో నిర్ణయించడానికి అల్గారిథమ్స్ ఉపయోగిస్తున్నప్పుడు, మెటాను కేవలం సమాచారం చేరవేసే సాధారణ మధ్యవర్తిగా (ఇంటర్మీడియరీ) చూడలేమని ప్రభుత్వ వర్గాలు బుధవారం స్పష్టం చేశాయి. అదొక సర్వీస్ ప్రొవైడర్ కిందికి వస్తుందని, అలానే పరిగణించాలని పేర్కొన్నాయి. మిగతా సర్వీస్ ప్రొవైడర్ల మాదిరిగానే మెటాకు కూడా చట్టపరంగా ఎన్నో బాధ్యతలు ఉంటాయని, ఇక మీదట తన ప్లాట్‌ఫామ్ కంటెంట్ విషయంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుందని వెల్లడించాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారతీయ చట్టాల ప్రకారం సోషల్ మీడియా కంపెనీలకు లభించే సేఫ్ హర్బర్ ఇమ్యూనిటీ లేదా చట్టపరమైన రక్షణపై కీలక వ్యాఖ్యలు చేసింది. మెటా తన ప్లాట్‌ఫామ్‌లో కంటెంట్ వ్యాప్తిని నియంత్రిస్తున్నందున, దానికి లీగల్ ఇమ్యూనిటీ వర్తించదని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ చట్టపరమైన సంరక్షణకు సంబంధించి తుది నిర్ణయం న్యాయస్థానాల చేతుల్లోనే ఉంటుందని, అది వాటి పరిధిలోని అంశం అని స్పష్టం చేసింది. ఇప్పటికే ప్లాట్‌ఫామ్‌లోని లోపాలను, కంటెంట్ నియంత్రణలో జరిగిన పొరపాట్లను మెటా బహిరంగంగా ఒప్పుకుందని, ఈ క్రమంలోనే ఇప్పుడు మరింత జవాబుదారీగా ఉండాల్సి వస్తుందని పేర్కొంది. 'ప్రతి సర్వీస్ ప్రొవైడర్‌కు కొన్ని బాధ్యతలు ఉంటాయి. మెటా తన ప్లాట్‌ఫామ్‌లో ఉన్న కంటెంట్‌కు బాధ్యత వహించేందుకు అంగీకరించిన తర్వాత నెక్స్ట్ ఫేజ్‌లో మరిన్ని బాధ్యతలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంతకుముందు ఆన్‌లైన్‌లో బాలల లైంగిక వేధింపుల కంటెంట్‌పై ( మెటా తన తప్పును అంగీకరించిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఇక మీదట ఇలాంటి కంటెంట్‌పై భారతీయ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందిస్తామని మెటా హామీ ఇచ్చింది. డిజిటల్ వేదికల్లో పిల్లల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తామని, నేరస్థుల్ని చట్టం ముందు నిలబెట్టడానికి ఈ విషయంలో భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని మెటా అధికార ప్రతినిధి వెల్లడించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై పిల్లల్ని రక్షించడం తమకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని తెలిపారు. కేంద్ర హోం శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (నిర్వహిస్తున్నటువంటి సైబర్ క్రైమ్ పోర్టల్‌కు చిన్నారుల భద్రతకు సంబంధించిన కేసుల్ని నేరుగా నివేదించేందుకు మెటా అంగీకరించింది. ఇప్పటివరకు ఇలాంటి చైల్డ్ సేఫ్టీకి సంబంధించిన కేసుల్ని మెటా అమెరికాకు చెందిన 'నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ ' సంస్థకు రిపోర్ట్ చేసేది. ఇప్పుడు భారత్‌లోని చట్టాలకు అనుగుణంగా ఇక్కడ భారతీయ పోర్టల్‌కే సమాచారం ఇచ్చేందుకు ఒప్పుకుంది.

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల



**మహానంది సెప్టెంబర్ 16 (నంది పత్రిక):–** మహానంది మండల ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదలైంది.తిమ్మాపురం ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో మహబూబ్ దౌల సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం 30,176 మంది ఓటర్లు ఉండగా, 38 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు, సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.ఎంఈవో రామసుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎలాంటి అభ్యంతరాలు లేవు.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 16 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఎటువంటి అభ్యంతరాలు రాలేదని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలకు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రచురించడం జరిగింది అన్నారు. ఈ ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు క్లైములు మరియు సూచనలు స్వీకరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు గడువుగా ఎటువంటి అభ్యంతరాలు క్లైములు సవరణకు సంబంధించి సూచనలు అందలేదని తెలిపారు. సమావేశంలో ముసాయిదా జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు లేవని నమోదు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.



**నంది పత్రిక ఆత్మకూరు..** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామం టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న గౌడు ఆకస్మిక మృతి చెందడంతో ఈరోజు కృష్ణాపురం గ్రామం ఆయన స్వగృహం నందు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాగన్న గౌడ్ కృష్ణాపురం గ్రామంలో నాయకులను కార్యకర్తలను కలుపుకొని టిడిపి పార్టీ బలపడడానికి అదేవిధంగా గ్రామంలో సర్పంచ్లు గెలవడానికి ఎమ్మెల్యేగా ఎలక్షన్ కి గట్టిగా కృషిచేసిన నాయకు డు ఆయన మరణ వార్త విని కృష్ణాపురం గ్రామంలోని నాయకులు కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు వరదరాజస్వామి ప్రాజెక్ట్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి ఆత్మకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష టిడిపి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మరియు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కే జి బి వి లో సూసైడ్ ప్రివెన్షన్‌పై అవగాహన

**విద్యార్థులు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి**



**నంది పత్రిక ఆత్మకూరు.** ఆత్మకూరు కేజీబీవీలో బుధవారం లిసూసైడ్ ప్రివెన్షన్ (ఆత్మహత్యల నివారణ)లిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ( డి సి పి యు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నాగజ్యోతి, చైల్డ్ హెల్ప్‌లైన్ ( సి హెచ్ ఎల్ ) సిబ్బంది పాల్గొన్నారు. కేజీబీవీ ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.నాగజ్యోతి గారు మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలకు మానసికంగా కుంగిపోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. పరీక్షల్లో మార్కులు తక్కువగా రావడం, ఇంట్లో తల్లిదండ్రులు లేదా ఇతరులు మందలించడం వంటి కారణాలతో ఎలాంటి తుది నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలని సూచించారు. జీవితంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, పట్టుదలతో ముందుకు సాగి ఉన్నతమైన విజయాలను సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అదనంగా బాల్య వివాహాల నివారణ, బాలల హక్కులు, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవసరమైన సమయంలో సహాయం పొందేందుకు సూసైడ్ ప్రివెన్షన్ హెల్ప్‌లైన్ 14416, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181 నంబర్ల గురించి వివరించారు. అవేర్నెస్ ప్రోగ్రాం లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కోమలి మరియు సిహెచ్ఎల్ స్టాప్ శ్రీలత వరలక్ష్మి ఇందిరా కె జి పి వి టీచర్స్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు

# నిమజ్జనం వేల కుటుంబంలో విషాదం

**-ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య**



**కొత్తపల్లి – నంది పత్రిక :** అందరి ఇల్లల్లో పండరోజు ఆనందాలు నింపుతుంది. అయితే వినాయక నిమజ్జనం వేల ఓ కుటుంబంలో విషాదం నెలకొన్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన చందవారి పెద్ద మద్దిలేటి (చాకలి మద్దిలేటి) (45) బుధవారం సాయంత్రం గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలకు వెల్లాడు. అక్కడ వినాయకుడి విగ్రహం వద్ద ఉంచిన లడ్డు వేలంపాటలో కూడా బాగానే పాల్గొన్నాడు. అక్కడి నుంచి ఇంటికి వెల్లాడు. ఇంతలోనే ఏమైందో తెలియదు కాని ఇంట్లో ఎవ్వరులేని సమయంలో ఫ్యాన్ కు అతని చిన్నకూతురి చున్నితో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్దిసేపటికి ఇంటికి వచ్చిన భార్య అంజనమ్మ తలుపులు తెరిచి చూడగా భర్త మద్దిలేటి విగతజీవిగా ఫ్యాన్కు వేలాడుతున్నాడు. అది చూసిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పండగ దినం రోజున గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. ఈ విషయంపై ఎస్ఐ జయశేఖర్ ను వివరణ కోరగా సంఘటన స్థలానికి సిబ్బందిని పంపించామని విచారణ చేస్తున్నామని చెప్పారు. కుటుంబ సభ్యులు పిర్యాదు చేయడానికి ఇంకా రాలేదని వారు వస్తే కేసు నమోదు చేస్తామని చెప్పారు. కాగా మృతుడికి భార్య అంజనమ్మ, ముగ్గురు కూతుర్లు ఉన్నారు.

# వైఎస్సార్ నగర్‌లో నూతన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం





## ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ 38 వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు కృషి అభినందనీయం

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 16 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు పరిధిలోని వైఎస్సార్ నగర్ కాలనీలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. 38వ వార్డు టిడిపి ఇంచార్జి , బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి ప్రత్యేక సహకారంతో ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరి, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్‌ను స్థానిక ప్రజల వినియోగార్థం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి గారు మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎంపీ నిధుల నుంచి ఈ వాటర్ ప్లాంట్ ను శాక్షన్ చేపించడం జరిగిందని వైఎస్సార్ నగర్ ప్రజల దీర్ఘకాలిక తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశామని తెలిపారు. వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు వైయస్సార్ నగర్ సమస్యల పట్ల త్వరితగతిన స్పందించడం ఎంతో అభినందనీయమని అన్నారు . ప్రజల సంక్షేమం, వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు గుర్తించి వాటిని పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని అన్నారు. వార్డు ప్రజల సంక్షేమం కోసం, వారి తాగునీటి కష్టాలను తీర్చాలనే సంకల్పంతో వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు గారు ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గారి సహకారం తీసుకుని ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గారి చొరవతో వైఎస్సార్ నగర్ ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందుబాటులోకి రావడం సంతోషకరం అని . వార్డులో ఎలాంటి సమస్యలున్నా ఎల్లప్పుడూ ముందుండి పరిష్కరించే సమర్ధవంతమైన నాయకత్వం తాటికొండ బుగ్గరాముడిదని . భవిష్యత్తులో కూడా వైఎస్సార్ నగర్ మరియు 38వ వార్డు పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, కాలనీల సమగ్ర అభివృద్ధికి నాయకులందరం కలిసికట్టుగా అండగా ఉంటారని . ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు .కార్యక్రమ నిర్వాహకులు, 38 వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ కాలనీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో ఎంపీ బైరెడ్డి శబరి గారి సహకారం, మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆశీస్సులతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు, రసూల్ బాషా, మరాఠీ సూరి, బాబురావు, ప్రసాద్ రెడ్డి, సౌభాగ్యవతి, పద్మావతి, మేషక్, షబ్బీర్, గౌండ ఖలీల్, చందు, సలీం, పరమేష్, కార్తీక్, బబ్లు, గోవింద నాయుడు , జనసేన సురేష్ మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## గణనాథుడి లడ్డు ప్రసాదం వేలంపాట. 52 వేలకు లడ్డూను దక్కించుకున్న మల్లు దామోదర్ రెడ్డి



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన వినాయకుడి లడ్డు ప్రసాదం వేలం పాటల్లో విజేత మల్లు దామోదర్ రెడ్డి దక్కించుకున్న ప్రసాదం. గణనాథుడి లడ్డు ప్రసాదం వేలంపాట52 వేలకు ఫలితం అత్యధిక ధరకు మల్లు దామోదర్ రెడ్డి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన గణనాథుడి లడ్డు ప్రసాదం వేలంపాట ఉత్సాహంగా జరిగింది. వేలం పాటలో50 వేల ధరకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను అభినందించారు. భక్తులు గ్రామస్తులు వేలంపాటలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## మహానంది మండలంలో వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

### గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



**మహానంది సెప్టెంబర్ 16 (నంది పత్రిక):-** మహానంది మండలంలో వినాయక నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, కోలాహలంగా ముగిశాయి. మండల పరిధిలోని అబ్బీపురం, బుక్కాపురం, తమ్ముడుపల్లి, గాజులపల్లె, ఆర్.ఎస్. గాజులపల్లె, మహానంది, మసీదుపురం తదితర గ్రామాల్లో మూడు రోజుల పాటు భక్తుల నుంచి నిత్య పూజలందుకున్న గణనాథులను భక్తులు గంగమ్మ ఒడికి చేర్చారు.వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గ్రామాల్లో స్వామివారి శోభాయాత్రలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ముఖ్యంగా యువత ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామాల గుండా సాగిన ఊరేగింపు అనంతరం స్వామివారి విగ్రహాలను మహానంది సమీపంలోని తెలుగు గంగ కాలువలో శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు.నిమజ్జనానికి ముందు పలు మండపాల వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాడి లడ్డూ ప్రసాదాలను దక్కించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## నిమజ్జనానికి తరలిన వినాయకుడు. ఉత్సాహంగా స్వామివారి ఊరేగింపు





**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో బుధవారం నాడు వినాయకుడిని పురవీధులలో వైభవంగా ఊరేగించారు. నిమజ్జనానికి తరలించే ముందు గ్రామంలోని యువతులతో పాటు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. సోమవారం ఉదయం మండపంలో వినాయకుడు కొలువు తీరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. రాత్రికి కోలాట బృందంతో అనేక భక్తి పాటలు గ్రామస్తుల ఆకట్టుకున్నాయి. బుధవారం నాడు గ్రామంలోని పురవీధుల్లో విగ్రహం వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వద్ద ఉంచిన లడ్డును వేలంపాట నిర్వహించగా50వేల రూపాయల గ్రామంలోని మల్లు దామోదర్ రెడ్డి పాట దక్కించుకున్నారు. దీంతో గ్రామంలో మరింత సందడి నెలకొంది. ఏ ఆటంకాలు లేకుండా గ్రామంలో సమైక్యతతో అందరూ స్వామివారి ఉత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కేసీ కెనాల్ లో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగాపురంలో వినాయక ఊరేగింపు.



**బేతంచర్ల: సెప్టెంబర్ 16 ( నందిపత్రిక )** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా పోలీసులు పకడ్బందీగా బందో బస్తు నిర్వహించడం జరిగింది.డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు,బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ. రమేష్‌బాబు పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు.ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు చర్యలు చేపట్టి,గణేష్ నిమజ్జన ఊరేగింపు ప్రశాంతంగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా విలేజ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహిస్తూ,చిన్నపాటి సమస్యకు కూడా తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. విధి నిర్వహణలో వెంకటేశ్వర్లు చూపిన అంకిత భావం, సమయ స్ఫూర్తి, అప్రమత్తతను గ్రామస్థులు ప్రశంసించారు. వినాయక ఊరేగింపు ప్రశాంతంగా,సజావుగా ముగియడంలో ఆయన అందించిన సేవలు అభినంద నీయమని గ్రామ ప్రజలు పలువురు పేర్కొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం

### అన్ని పార్టీ నాయకులతో మాట్లాడు తున్న ఎంపీడీవో తాహిర్ హుస్సేన్



**చాగలమర్రి సెప్టెంబర్ 16 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగల మర్రిలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటిసి, రెండవ సాధారణ ఎన్నికలు-2026 కు సంబంధించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ ల వివరాలపై అభ్యంతరాలు, సూచనల కొరకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో, ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 48 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయగా మండలంలో ఒక జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 40 ఒక్క 1000 348 ఓట్లు ఉన్నాయన్నారు. వీటిలో 21, 48 మంది పురుషులు, 20,202 మంది మహిళలు ఒక ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేంద్రప్రసాద్, ఈవో తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 16 నంది పత్రిక**బాల్య వివాహాలపై అవగాహన మరియు నేటితరం పిల్లల్లో చిన్న సమస్య వస్తే వారి ఆలోచన విధానం ఆత్మహత్యల వైపు వెళుతున్న తరుణంలో ఆత్మహత్యల జరగకుండా అవగాహన కార్యక్రమాన్నిఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామంలోని ట్రైబల్ స్కూల్ నందు ఓ ఆర్ డబ్ల్యు డి సి పి యు సిబ్బంది సునంద కుమారి. అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పిల్లలతో ఇంట్రాక్ట్ అయ్యి చైల్డ్ మ్యారేజ్ గురించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ గురించి 181. ఆడపిల్లల లైంగిక నేరాలు నుంచి ఎలా రక్షించుకోవాలో సెల్ఫ్ డిఫెన్స్ గురించి చెప్పటం జరిగింది. ప్రస్తుతం పిల్లలు మానసిక కుషించిపోకుండా పరీక్షల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్య ప్రయత్నం మార్గం కాదు సమస్యకు తగ్గ పరిష్కారం ఉంటుందని బుద్ధిబలంతో ఆలోచన విధానం పెంచుకోవాలన్న విషయాలపై పిల్లల మనసుల్లో ధైర్యాన్ని తదితర అంశాలను గురించి తెలిపారు.. ఈ కార్యక్రమం అహోబిలం సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు మరియు ట్రైబల్ స్కూల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

## మిద్దెల గ్రామంలో ఘనంగా శ్రీరామ యూత్ వినాయక నిమజ్జన వేడుకలు...



**కాశినాయన, సెప్టెంబర్ 16 ( నంది పత్రిక):** కడప జిల్లా కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి.మూడు రోజుల పాటు మండపం వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బుధవారం సాయంత్రం వినాయక స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం మేళతాళాలు, డప్పుల నడుమ శోభాయాత్ర చేపట్టారు.యువత, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై గణేశ్ నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. భక్తులు స్వామివారిని నిమర్జనానికి పంపుతూ వచ్చే ఏడాది మరింత వైభవంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినాయక స్వామివారి లడ్డు వేలంపాటలో యర్రబల్లి ఓబయ్య రూ.70,000లకు పవిత్ర లడ్డూను గెలుచుకున్నారు.ఈ సందర్భంగా ఓబయ్య కుటుంబానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.వినాయక చవితి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన గ్రామ పెద్దలు,దాతలు, యువత, మహిళలు, భక్తులందరికీ శ్రీరామ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల ఐకమత్యంతో ప్రతి సంవత్సరం ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని శ్రీ రామ యూత్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు,మిద్దెల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆకుకూరలతోనే సంపూర్ణ ఆరోగ్యం



**మహానంది సెప్టెంబర్ 16 (నంది పత్రిక)** ఆకుకూరలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని అంగన్‌వాడీ టీచర్ నాగపుష్పలత పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామం అంగన్‌వాడీ సెంటర్-3 లో బుధవారం 9వ పోషణ్ మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, పిల్లలు రక్తహీనత బారిన పడకుండా ఉండటానికి ఆకుకూరలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా వీటిలో ఉండే ఐరన్, విటమిన్-ఎ, క్యాల్షియం శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయని వివరించారు.ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న బలవర్ధకమైన పోషక ఆహారం (బాలామృతం, గుడ్లు, పాలు) యొక్క ప్రాధాన్యతను మరియు వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా తల్లులకు వివరించారు. సరైన పోషకాహార అలవాట్లతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో స్థానిక అంగన్వాడి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజల భాగస్వామ్యం అవసరం.

**తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీప్ సెప్టెంబర్ 16 నంది పత్రిక** పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ భద్రత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. బుధవారం భీమవరం మండలం, రాయలం గ్రామంలో బైపాస్ రోడ్డు వద్ద నిర్వహించిన స్వచ్ఛపదం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. రాయలం గ్రామంలోని ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టంగా చేపట్టేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని పేర్కొన్నారు. తడి చెత్తలో ఆహార వ్యర్థాలు, కూరగాయల తొక్కలు, ఇతర తేమతో కూడిన వ్యర్థాలను, పొడి చెత్తలో ప్లాస్టిక్, కాగితాలు, ఇతర పొడి వ్యర్థాలను వేరు చేయాలని తెలిపారు. పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అప్పగించాలని, చెత్తను రోడ్లపై, కాలువల్లో, ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. గ్రామాల్లోని ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డబ్ల్యూఓ వెంకటలక్ష్మి, ఎంపీడీవో మురళి గంగాధరరావు, పంచాయతీ ఈవో పీ. వీర్రాజు, స్థానిక నాయకులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ ఆయుధ ప్యాకేజీ

పశ్చిమాసియాలో ఇరాన్- అమెరికా ఘర్షణ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్‌కు 2.8 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో రూ.26 వేల కోట్లు) ఆయుధ ప్యాకేజీని అమెరికా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఆయుధ ప్యాకేజీలో ఒక్కొక్కటి 900కిలోల బరువున్న 40,000 బాంబులు ఉండనున్నట్లు సమాచారం. ప్రతిపాదిత ప్యాకేజీలో 20,000 వీఖ-84 బాంబులు, 20,000 దీూఖ-117 బాంబులతో పాటు 20 వేలు ×-2000 పెనెట్రేటర్ వార్‌హెడ్‌లు ఉండనున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో ఇజ్రాయెల్‌కు అమెరికా ఇంత భారీ మొత్తంలో ఆయుధాలను ఒకేసారి విక్రయించడం ఇదే అయి ఉంటుందని తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా అధికారులకు ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది.ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెల్ కోసం 2.8 బిలియన్ డాలర్ల ఆయుధ ప్యాకేజీని సిద్ధం చేస్తోంది. దీనికి యూఎస్ ఫారిన్ మిలిటరీ ఫైనాన్సింగ్ ప్రోగ్రామ్ ద్వారా నిధులు సమకూర్చనున్నారు. ఈ కార్యక్రమం కింద అమెరికన్ ఆయుధాలను కొనుగోలు చేయడానికి ఇజ్రాయెల్‌కు నిధులను వాషింగ్టన్ అందిస్తుంది. ఈ ప్రతిపాదిత ఆయుధ ప్యాకేజీ గత జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వాల హయాంలో ఇచ్చిన ప్యాకేజీని దాటేసింది. ఈ ప్రతిపాదిత ఆయుధ ప్యాకేజీ గురించి అమెరికా కాంగ్రెస్‌లోని సంబంధిత కమిటీలకు అనధికారికంగా సమాచారం అందింది. యూఎస్ సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ, అమెరికా హౌస్ విదేశీ వ్యవహారాల కమిటీని ట్రంప్ ప్రభుత్వం సంప్రదించిందని అమెరికా మీడియా తన కథనంలో పేర్కొంది. 2.8 బిలియన్ డాలర్ల ఆయుధ ప్యాకేజీకి ఆమోదం తెలపాలని ఆ కమిటీలను కోరుతోందని స్పష్టం చేసింది. చరిత్రాత్మకంగా ఇజ్రాయెల్‌కు ఆయుధాల అమ్మకాలకు ఉభయపక్షాలు మద్దతు ఇచ్చాయని వెల్లడించింది. అయితే గాజా, ఇరాన్‌లోని సంఘర్షణల నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అమెరికా రక్షణ మద్దతు ఇవ్వడంపై కొంతమంది చట్టసభ సభ్యులు వ్యతిరేకత వ్యక్తం చేశారని చెప్పింది. ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయంపై వాషింగ్టన్‌లో చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదిత ఆయుధ ప్యాకేజీ సిద్ధం అయ్యిందని తెలిపింది. ఇజ్రాయెల్‌కు అమెరికా రక్షణ సహాయాన్ని నిలిపివేయడానికి మద్దతుగా ఈ ఏడాది జులైలో వంద మందికి పైగా డెమొక్రాట్లు ఓటు వేశారని నివేదించింది. అయినప్పటికీ రిపబ్లికన్ చట్టసభ సభ్యులు ఇజ్రాయెల్‌కు విస్తృతంగా మద్దతు ఇస్తూనే ఉన్నారని చెప్పింది. కాగా, అమెరికా ఆయుధాగారంలో ఉన్న అత్యంత విధ్వంసకరమైన బాంబుల్లో ఎంకే-84 ఒకటి. ఇది పేలిందంటే పెద్ద లోహపు శకలాలు వేలాది అడుగుల దూరంలో ఎగిరిపడే అవకాశం ఉంది. అలాగే ఈ బాంబు దృఢమైన నిర్మాణాలను సైతం పేల్చేయగలదు. ఇజ్రాయెల్ ఈ తరహా బాంబులను లెబనాన్, గాజాలో గతంలో పలు సార్లు ప్రయోగించింది. దాంతో అప్పట్లో బైడెన్ ప్రభుత్వం వాటి డెలివరీని నిలిపిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే డొనాల్డ్ ట్రంప్ రెండో సారి 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిలుపుదలను ఎత్తివేశారు. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇలాంటి భారీ బాంబులను ఉపయోగించడం వల్ల పౌరుల ప్రాణాలకు తీవ్ర నష్టం జరుగుతుందని మానవ హక్కుల సంఘాలు అప్పట్లో ఆందోళన వ్యక్తం చేశాయి. అయినా ట్రంప్ వెనక్కి తగ్గలేదు. అయితే గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ సైనిక చర్యల నేపథ్యంలో ఈ ప్రతిపాదిత ప్యాకేజీ సిద్ధమవ్వడం గమనార్హం. కాగా, ఇజ్రాయెల్ రక్షణ అవసరాలకు అమెరికా మొదటి నుంచి అండగా ఉంటోంది. కాగా.. అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఏడు అరబ్ దేశాలకు చెందిన అత్యున్నత స్థాయి సైనికాధికారులు జర్మనీలో రహస్యంగా సమావేశమయ్యారు. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం, ప్రాంతీయ భద్రత, హూతీల దాడులు, హర్ముజ్ జలసంధి పరిస్థితులపై ఈ భేటీలో చర్చించినట్లు అని ఆక్సియోస్ నివేదిక వెల్లడించింది. అమెరికా సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఈజిప్ట్‌కు చెందిన సైనికాధికారులు ఇందులో పాల్గొన్నారు. ఆయా ప్రభుత్వాలు ముందుగా ఈ సమావేశాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ జర్మనీలో ఎనిమిది దేశాల సీనియర్ సైనికాధికారులతో షెడ్యూల్ ప్రకారం సమావేశం నిర్వహించినట్లు సెంట్?కామ్ ధ్రువీకరించింది. ప్రాంతీయ భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడమే సమావేశం ఉద్దేశమని తెలిపింది.

# సెప్టెంబర్ 18 న మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 16 నంది పత్రిక** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో 2వ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 18వ తేదీ (శుక్రవారం ) మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మున్సిపల్, మండల స్థాయి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ పరిశుభ్రత సాధ్యం

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్**

**స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచి సామాజిక బాధ్యతను పెంపొందించాలి**

**: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీప్ సెప్టెంబర్ 16 నంది పత్రిక** అమరావతి నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత కాదని, ప్రజల్లో పరిశుభ్రతపై పూర్తి అవగాహన కల్పించి, వారు స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించేలా చైతన్యం తీసుకురావాలని అన్నారు. ప్రజల్లో ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే పట్టణాలు, నగరాలు, గ్రామాలు శాశ్వతంగా పరిశుభ్రంగా ఉండటం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, పునర్వినియోగం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి పరిశుభ్రత కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భీమవరం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా2026 ప్రచార కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు వివిధ కార్యక్రమాలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. సెప్టెంబరు 19న సముద్ర తీర ప్రాంతంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, మత్స్యకార సంక్షేమ సమితి సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.వ్యర్థాల నుంచి సంపద సృష్టించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం తొలుత రెండు గ్రామాలు, మున్సిపాలిటీలను ఎంపిక చేసి దత్తత తీసుకుని, అక్కడ సమగ్ర కార్యాచరణను అమలు చేస్తామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణ, వేరు చేయడం, పునర్వినియోగం, రీసైక్లింగ్ తదితర వాటిని పూర్తిస్థాయిలో విస్తరించి అనంతరం మిగిలిన గ్రామాలు, మున్సిపాలిటీలలోనూ



కార్యక్రమాలను విస్తరిస్తామని వివరించారు. స్వచ్ఛత హీ సేవా2026లో భాగంగా 'స్వచ్ఛతతో సమృద్ధి', 'ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత', 'స్వచ్ఛత పాఠశాల', పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆమె వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి డిఇఓ ఓ వి ఎస్ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషన రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లు అందేలా చర్యలు





**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి**

**కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**రాయలం గ్రామ సచివాలయంలో కొత్త పింఛన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన లిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం, బ్యూరో చీఫ్ 16 సెప్టెంబర్ నంది పత్రిక** పింఛన్లు పొందలేక మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం భీమవరం మండలం, రాయలం గ్రామ సచివాలయంలో సామాజిక పింఛన్ల కోసం జరుగుతున్న కొత్త దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన పడమటి మంగమ్మకు కొత్తగా వృద్ధాప్య పింఛన్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా నిర్వహించి, రిజిస్ట్రేషన్ రసీదును అందజేశారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను ఏపీ సేవ పోర్టల్ లో నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో పింఛన్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులతో పాటు, అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్లు పొందలేకపోయిన వారికి కూడా అవకాశం కల్పించేందుకు కొత్తగా దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులు తమకు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ అర్హతకు సంబంధించిన వివరాలను సమర్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రేషన్, అర్హత పరిశీలన వంటి ప్రక్రియలను సంబంధిత అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో వృద్ధాప్య, వికలాంగుల, వితంతు పింఛన్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. దరఖాస్తుదారుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.సమయభావం తక్కువగా ఉన్నందున గ్రామ సచివాలయాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డబ్ల్యూఓ వెంకటలక్ష్మి, ఎంపీడీవో మురళి గంగాధర్ రావు, పంచాయతీ ఈవో పీ. వీర్రాజు, డిపి ఆర్ సి రిశోర్స్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.





# వినాయకుని లడ్డు ప్రసాదం 56 వేలకు వేలంపాటలో దక్కించుకున్న పవన్ కుమార్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 16 నంది పత్రిక** వినాయక చవితి పండగ పురస్కరించుకొని బుధవారం నాడు చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో సాయి కుంట స్ట్రీట్ వినాయకుడు లడ్డు ప్రసాదం వేలంపాట జరిగింది ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వై పవన్ కుమార్ రెడ్డి 56 వేల రూపాయలు వేలం పాట లో స్వామి వారి ప్రసాదమైన లడ్డును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన వినాయకమయ్య లడ్డు ప్రసాదం వేలంలో దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రసాదాన్ని మా కుటుంబ సభ్యులే కాక గ్రామంలోని ప్రసాదాన్ని పంచడం ఆనందంగా ఉందని స్వామివారి కటాక్షంతో లడ్డు వేలంలో రావడం తనకు ఎంతో మహాభాగ్యముగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నంది పత్రిక

గురువారం 17 - 09 -2026

# అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌కు హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్






**అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 విజేతగా డ్రాగన్ విజేత, రన్నరప్ జట్లకు బహుమతులు అందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగాలి మంత్రి సత్యకుమార్ యాదవ్**

**యువతలో క్రమశిక్షణ, పట్టుదల పెంచేది క్రీడలే మంత్రి సత్యకుమార్ యాదవ్**

**క్రీడల్లో రాణించే యువతకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తాం మంత్రి సత్యకుమార్ యాదవ్**

ధర్మవరం,బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 16 నంది పత్రిక భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకార్థం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో నిర్వహిస్తున్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 ఫైనల్ మ్యాచ్ బుధవారం ఉత్కంఠభరితంగా జరిగింది. ఆగస్టు 20వ తేదీ నుంచి కొనసాగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ పోరును రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖా మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని వీక్షించారు. ఫైనల్ మ్యాచ్‌లో డ్రాగన్ ౩×, పెనుకొండ జట్లు తలపడగా.. ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. తొలుత బ్యాటింగ్ చేసిన డ్రాగన్ ౩× జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 239 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన పెనుకొండ జట్టు 15 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. దీంతో డ్రాగన్ ౩× జట్టు 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టోర్నమెంట్ సీజన్-3 విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత డ్రాగన్ ౩× జట్టుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1 లక్ష నగదు బహుమతితో పాటు విజేత ట్రోఫీని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన పెనుకొండ జట్టుకు రూ.50 వేల నగదు బహుమతితో పాటు రన్నరప్ ట్రోఫీని అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన డ్రాగన్ ౩× ఆటగాడు ఎం. ప్రశాంత్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, పెనుకొండ జట్టు ఆటగాడు ఆసిఫ్ అన్వర్ ఉత్తమ బౌలర్‌గా నిలిచారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే పరిమితం కాకుండా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, సమయస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా క్రీడాకారుల్లో సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. మైదానంలో ప్రతి మ్యాచ్ ఒక కొత్త అనుభవాన్ని, ప్రతి ఓటమి ఒక పాఠాన్ని, ప్రతి విజయం మరింత ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలనే స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లోని యువత తమ ప్రతిభను గుర్తించి క్రీడల్లో ముందుకు సాగాలని, క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారి స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిలో ఐక్యత, స్నేహభావం, పోటీతత్వాన్ని పెంచేందుకు దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమం ద్వారా యువతలో ఆరోగ్యం, క్రీడలు, సామాజిక బాధ్యతల పట్ల అవగాహన పెరగడం అభినందనీయమన్నారు.

టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన డ్రాగన్ ౩× జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన పెనుకొండ జట్టుకు మంత్రి అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ఎం. ప్రశాంత్, ఉత్తమ బౌలర్‌గా నిలిచిన ఆసిఫ్ అన్వర్‌తో పాటు టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందించారు. గెలుపు కంటే క్రీడాస్ఫూర్తితో పోటీలో పాల్గొనడం ముఖ్యమని, నిరంతర సాధనతో ప్రతి క్రీడాకారుడు తన లక్ష్యాలను సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, బీజేపీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ, క్రీడాకారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 17 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ



ఏలూరు, బ్యూరో చీఫ్ సెప్టెంబర్, 16 నంది పత్రిక ఏలూరు జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్, 17వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ కు చెప్పారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం నిర్వహణపై బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. . ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నెల రోజులపాటు ఒక సామజిక ఉద్యమంగా నిర్వహించాలన్నారు. సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలందరూ బాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ఇంటికి వచ్చే చెత్త సేకరణ వాహనానికి తడి, పొడి చెత్తలను వేరుచేసి అందించేలా అవగాహన కలిగించాలన్నారు. అపారిశుద్ధ్యం కారణంగా వ్యాధుల వ్యాప్తి, అనారోగ్య పరిస్థితులపై ప్రజలను తెలియజేయాలన్నారు ఏలూరు జిల్లా నుండి పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఏలూరు జిల్లాలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను మంత్రికి తెలియజేసారు. జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్, 17వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం ప్రతీ గ్రామం, పురపాలక సంఘాలలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి

ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగుతున్న యుద్ధాలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ యుద్ధాలవల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టింది. నేడు పలు దేశాల మధ్య యుద్ధాల వల్ల అన్ని దేశాలలో నిత్యావసర ధరలు ఎగిసిపడుతున్నాయి. వాస్తవానికి యుద్ధాలు మానవాళికి అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది సైనికులు, ప్రజలు మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మరింత భయంకరమైన విధ్వంసం జరిగింది. దాదాపు ఎనిమిది కోట్ల మంది ప్రాణ నష్టం, లక్షల కోట్ల ధన నష్టం జరిగింది. దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. అయినా, ప్రపంచానికి శాశ్వత శాంతి లభించలేదు. లీగ్ ఆఫ్ నేషన్స్, ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి వంటి సంస్థలు ఏర్పడినా ప్రపంచంలో యుద్ధాలు ఆగలేదు. సామ్రాజ్యవాదం, ఆర్థిక ఆధిపత్యం, మతపరమైన విద్వేషాలు, పరోక్ష యుద్ధాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం కొరియా, వియత్నాం యుద్ధాలు కూడా లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నాయి. పాలస్తీనా--ఇజ్రాయెల్ ఘర్షణలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘటనలు ప్రపంచాన్ని అశాంతి వైపు నెడుతున్నాయి. గతం నుంచి పాఠాలు నేర్చుకోవడంలో మానవజాతి విఫలమవుతోంది. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపం చెందిన అశోకుడు.. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో అలాంటి పరివర్తన ఎంతవరకు కనిపిస్తోంది?! వసుధైవ కుటుంబకంలో ప్రపంచమంతా ఒక కుటుంబమే. అయినప్పటికీ, ఆధిపత్య ధోరణులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే వర్గాలు యుద్ధానంతర సమాజ దుస్థితిని మరిచిపోతున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులు, అపారమైన ఆయుధ సంపత్తి శాంతిని తీసుకురాలేవు. అదే సంపదను పేదరికం, ఆకలి, వైద్యం, విద్య కోసం వినియోగిస్తే ప్రపంచం మరింత సంతోషంగా మారుతుంది. యెమెన్, సూడాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ప్రజలు నేటికీ ఆకలి, నిరాశ్రయం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. మానవాళిపై దయ, ప్రేమ, సహానుభూతి పెరిగినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమవుతుంది. శాంతి చర్చలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా మానవ సంక్షేమానికి దారి తీయాలి. ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, అహింసా సిద్ధాంతం, "వసుధైవ కుటుంబకం" భావనల ద్వారా మార్గదర్శకత్వం వహించాలి. మరోవైపు పశ్చిమాసియాలో ఇరాన్?తో చేస్తున్న యుద్ధం అమెరికాకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. 2026 ఆగస్టు నాటికి అమెరికా రక్షణ శాఖ ఈ యుద్ధం కోసం సుమారు 38 బిలియన్? డాలర్లు (సుమారు రూ.3.65 లక్షల కోట్లు) మేర ఖర్చు చేసినట్లు కాంగ్రెషనల్? బడ్జెట్ ఆఫీస్? (సీబీఓ) తాజా నివేదికలో పేర్కొంది. ఒక వేళ యుద్ధం తీవ్రత జులై నాటి స్థాయికి పెరిగితే, అమెరికా నెలవారీ యుద్ధ ఖర్చు 3 బిలియన్? డాలర్లకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది.సీబీఓ అనేది అమెరికా కాంగ్రెస్?కు, బడ్జెట్?, ఆర్థిక విశ్లేషణలు అందించే ఒక నిష్పాక్షిక సంస్థ. ఇది తాజాగా "ఇరాన్?పై అమెరికా సైనిక చర్యల ఖర్చు అంచనా" అనే పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఇరాన్?తో యుద్ధానికి సంబంధించిన ఖర్చులను నాలుగు విభాగాలుగా చూపించింది. అవి ఏమిటంటే? రక్షణ శాఖ కార్యకలాపాలు, రవాణా, నిర్వహణ ఖర్చులు; ఆర్కొట్? ఖర్చులు (ఒకదాని కోసం కేటాయించినవి మరొకదానికి వాడడం వల్ల కలిగే నష్టం); సరఫరా అంతరాయాలు, ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు; దౌత్యపరమైన చర్యలు, విదేశీ సాయం వంటి అదనపు ఖర్చులు. "అమెరికా రక్షణ శాఖ ఖర్చు చేసిన 38 బిలియన్ డాలర్లలో ఎక్కువ భాగం, యుద్ధంలో వాడేసిన మందుగుండు సామగ్రిని, నష్టపోయిన ఆయుధాలను మళ్లీ భర్తీ చేసుకోవడానికి ఖర్చు అయ్యింది. యుద్ధ విమానాల మోహరింపు, ఇంధనం ఖర్చు కూడా ఇందులో భాగంగా ఉంది. వాస్తవానికి యుద్ధం ప్రారంభమైన మొదట్లో ఘర్షణలు చాలా తీవ్రంగా జరిగాయి. ప్రస్తుతం తక్కువ తీవ్రతతో నామమాత్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకవేళ మే, జూన్? నెలల తరహాలోనే మళ్లీ ఘర్షణలు తీవ్రమైతే, అమెరికా అదనంగా నెలకు 2 బిలియన్? డాలర్లు (సుమారు రూ.19.182 కోట్లు) ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదే ఈ ఘర్షణలు జులై నాటి తీవ్రతకు పెరిగితే ఆ ఖర్చు నెలకు 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.28,773 కోట్లు)కు చేరుతుంది. యుద్ధం తీవ్రత మరింత పెరిగితే ఆ ఖర్చులు ఇంకా పెరగవచ్చు. రక్షణ శాఖ మాకు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రభుత్వ డేటాబేస్లు, బహిరంగ నివేదికల ఆధారంగా ఈ అంచనాలు వేశాం" అని సీబీఓ పేర్కొంది. జూన్?లో ట్రంప్ ప్రభుత్వం 87.6 బిలియన్ డాలర్ల అదనపు నిధులు కోరింది.అందులో రక్షణ శాఖకు సంబంధించినవే 67.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో ఇరాన్?తో యుద్ధానికి కేటాయించినవి 42.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది సీబీఓ అంచా వేసిన ఖర్చు కంటే 10 శాతం ఎక్కువ కావడం గమనార్హం.క్షిపణి రక్షణ వ్యవస్థల వాడకం భారీగా పెరగడం వల్ల అమెరికా వద్ద మిస్సైల్స్? నిల్వలు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీబీఓ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సైన్యానికి ఇది ఇబ్బందికర పరిణామమేనని స్పష్టం చేసింది. ఇరాన్? వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల హార్మూజ్? జలసంధి, ఎర్ర సముద్రం ద్వారా జరిగే చమురు, సహజవాయువు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, పెట్రోల్?, డీజిల్, జెట్ ఫ్యూయెల్? ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల వల్ల 2027 మొదటి త్రైమాసికంలో వినియోగ వస్తువుల ధరలు (పీసీఈ) ద్రవ్యోల్బణం మునుపటి అంచనాల కంటే 0.5 శాతం, కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రభావం అమెరికా ట్రెజరీ వడ్డీ రేట్లపై కూడా పడే అవకాశం ఉందని, 2026లో మూడు నెలల ట్రెజరీ బిల్లు రేట్లు 0.2 శాతం వరకు పెరగవచ్చని సీబీఓ అంచనా వేసింది. అయితే దౌత్యపరమైన చర్యలు, విదేశీ సహాయానికి అయ్యే అదనపు ఖర్చులను ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయలేమని, అది యుద్ధ ముగింపుపై ఆధారపడి ఉంటుందని సీబీఓ పేర్కొంది. ఏదేమైనా ఈ యుద్ధాలు త్వరగా ముగిసిపోతే తప్ప ప్రజలకు కాస్త ఉపశమనం లభించదు.

## పటిష్టంగా పనిచేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం

విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 16 నంది పత్రిక స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పిలుపునిచ్చారు. విలీన మండలాల్లో బుధవారం ఆమె చింతూరు మరియు కూనవరం మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు మరియు జమాల్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. నియోజక వర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ మరియు స్థానిక సంస్థలు ఎన్నికల పరిశీలకులు కడుపూడి సత్తిబాబు ల సౌజన్యంలో నిర్వహించిన సమావేశాల్లో తొలుత ఆమెకు పార్టీ శ్రేణులు అభిమానులు సాదర స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం లో ఆమె మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను గుర్తించి వారి రాజకీయ భవిష్యత్తుకు మంచి బాటలు పడే రోజుకు సమీపించాయన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. ప్రతీ బూత్ లో అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించేలా కృషి చేయాలని సూచించారు. దానికి గానూ తనవంతుగా ఏమి చేయాలో అంతా ఎలాంటి లోపంలేకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే పోలవరం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల హామీలు మేరకు అన్నింటినీ అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా అమలు చేసిన ఘనత కూటమిదే అన్నారు.

**ఐకమత్యంగా ఉంటూ కూటమి ధర్మాన్ని పాటిద్దాం**కార్యకర్తలకు సముచిత స్థానం అందించే పార్టీ తెదేపా అని నియోజక వర్గ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కడుపూడి సత్తిబాబు మరియు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ లు స్పష్టం చేశారు. చింతూరు, కూనవరం మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పలు సూచనలు సలహాలు చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరారు. ప్రతీ కార్యకర్త కష్టం అన్నీ తనకు తెలుసని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యకర్తలు వారు కష్టపడ్డ విధానాల ప్రకారం వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధిష్టానం ఆదేశాలు ప్రకారం కూటమికి కేటాయించిన స్థానాలను వారికి కేటాయించి మిగిలిన స్థానాల్లో పోటీచేయాల్సి ఉంటుందన్నారు. ఆయా స్థానాల్లో పోటీచేసే ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలతో త్వరలో రంపచోడవరం లో ఏర్పాటు చేసే సమావేశానికి ఆశావహులు అందరూ హాజరు కావాలని కోరారు.

**రెపరెపలాడిన తెలుగు దేశం జెండా ఆవిష్కరణ** విలీన మండలాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఉత్సాహం ఆశాజనకంగా ఉందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలం ముల్లూరు మరియు రేపాక గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు ఆధ్వర్యంలో

తెలుగుదేశం పార్టీ జెండా స్తూపం ఆవిష్కరణలి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఆమెకు పార్టీ శ్రేణులు అభిమానులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమెచేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ జెండా స్తూపం ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వార్డులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎంతగా పనిచేస్తే అంత గుర్తింపు ఇచ్చే పార్టీ తెలుగుదేశం అన్నారు. ప్రతీ కార్యకర్త అకుంఠిత దీక్షతో అన్ని ఎన్నికల్లో జెండా ఎగిరేలా చైతన్యం చేశారు.

**తెదేపాలోకి "క్యూ" కట్టిన వైకాపా కార్యకర్తలు**

పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి వచ్చేవారికి సాదర స్వాగతం ఇస్తామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మండలంలోని చింతూరు మరియు కూనవరం మండలాల్లో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు మరియు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో తెదేపాలోకి "క్యూ" కట్టిన కార్యకర్తలలి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు నచ్చి ప్రాముఖ్యంగా పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారికి మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారు స్థానిక శ్రేణులను కలుపుకొని పనిచేయాలని సూచించారు. అలాగే రానున్న ఎన్నికల్లో వారు కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. అప్పుడే వారి సామర్థ్యం ఎంతో ఏమిటో అనేది తెలుస్తుందన్నారు. అనంతరం ఆమె వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో తనవంతుగా బాధ్యతగా ఉంటానని భరోసా ఇచ్చారు.



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్,వంతల రాజేశ్వరి, నియోజక వర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు,షేక్ జమాల్ ఖాన్, జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి పార్టీ శ్రేణులు , వివిధ అనుబంధ కమిటీల సభ్యులు , అధిక సంఖ్యలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com